ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -88 పేజీలు - 08 వెల - 06/- గురువారం 10 జులై 2025

## 26/11 ముంబై దాడుల కేసు..
# తహావర్ రాణాకు కస్టడీ పొడిగింపు

- 26/11 ముంబై ఉగ్రదాడి కేసులో నిందితుడు తహావర్ రాణా
- ఆగస్టు 13 వరకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించిన ఢిల్లీ కోర్టు
- రాణాపై అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేసిన జాతీయ దర్యాప్తు సంస్థ
- దాడితో తనకు ఎలాంటి సంబంధం లేదని విచారణలో వెల్లడి




2లో

# ఢిల్లీకి చేరిన కుర్చీ పంచాయతీ..

- సీఎం సిద్ధూ, డిప్యూటీ సీఎం డీకే హస్తిన పర్యటన
- బెంగళూరులో ఎమ్మెల్యేలతో చర్చిస్తున్న పార్టీ ఇన్‌చార్జ్ సుర్జేవాలా
- నాయకత్వ మార్పుపై పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ
- కర్ణాటక సీఎం మార్పుపై మరోసారి ఊహాగానాలు





# మంత్రుల తీరుపై సీఎం అసహనం..!

### బాగా పనిచేయకుంటే మాజీల జాబితాలో చేరుతారు
### కేబినేట్ భేటీలో ఘాటుగానే హెచ్చరికలు



అమరావతి,**జులై 9 రిపబ్లిక్ న్యూస్** : మరోమారు మంత్రులకు సిఎం చంద్రబాబు ఘాటుహెచ్చరికలు చేశారు. ప్రజల్లోకి వెళ్లాలని, ప్రభుత్వ కార్యక్రమాల అమలను పరిశీలించాలన్నారు. లేకుంటే మాజీలు కాక తప్పదన్నరు. ఈ మేరకు కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ మంత్రులు.. ఇక రోజులు లెక్కపెట్టుకోండి అని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై సరిగ్గా స్పందించ కున్నా.. కార్యకర్త, నాయకులకు గౌరవం ఇవ్వకున్నా.. మీ ప్లేస్‌లో కొత్తవారు వస్తారని మంత్రులకు స్పష్టం చేశారు. ఇక నుంచి మీరు 1995 సీఎంను చూస్తారని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. మంత్రివర్గ సమావేశంలో 12 అంశాలపై చర్చించారు. మంత్రులు ఎవరూ సంతృప్తికరంగా పనిచేయడం లేదని కేబినెట్ భేటీ–లో సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళా ఎమ్మెల్యేను వైసీపీ నేతలు కించపరిస్తే.. వెంటెనే ఎందుకు స్పందించలేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. మిగతా 2లో...




# భారత్ బంద్ ప్రశాంతం

- 10ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యలో ఆందోళనలు
- బెంగాల్, కేరళ, ఒడిశా రాష్ట్రాల్లో ఎఫెక్ట్
- మూతపడిన పలు పరిశ్రమలు
- ప్రధాన రంగాలన్నీ ప్రభావితం
- కేంద్ర ప్రభుత్వం తీరుపై పెద్ద ఎత్తున నినాదాలు

**న్యూఢిల్లీ, జులై 9 రిపబ్లిక్ న్యూస్** : కొత్త కార్మిక చట్టాలు, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 10 ట్రేడ్ యూనియన్లు బుధవారం దేశవ్యాప్తంగా భారత్ బంద్కు పిలుపునిచ్చాయి. కార్మిక సంఘాల పిలుపు మేరకు ఉద్యోగులు, కార్మికులు నిరసనకు దిగారు. మిగతాది 2లో...

# రాజధాని నిర్మాణ వేగమే లక్ష్యం




- అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం
- నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కుకోసం 790 ఎకరాలసేకరణ
- హడ్కో నుంచి తీసుకున్న రుణాలకు గ్యారంటీ
- మంచినీటి సరఫరాకు రూ.10వేల కోట్ల రుణాల
- ధాన్యం పాత బకాయిల చెల్లింపులకు రూ. 672 కోట్లు విడుదల
- ఎపి కబినేటీ నిర్ణయాలు మీడియాకు వెల్లడించిన మంత్రి పార్థసారథి

అమరావతి**జులై 9 రిపబ్లిక్ న్యూస్** :
ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు–, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు, సరిహద్దుల విస్తరణ తదితర నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. బుధవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. హడ్కో నుంచి తీసుకున్న రుణాలకు గ్యారంటీ ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందిమిగతాది 2లో...

# మామిడి రైతులను పట్టించుకోని ప్రభుత్వం

- కనీస ధరలు చెల్లించకుండా మోసం
- ఏ పంటకూ గిట్టుబాటు ధరలు రావా
- రైతులు రాకుండా ఆంక్షలు విధించడమేంటి
- బంగారుపాళ్యం పర్యటనలో మండిపడ్డ జగన్





చిత్తూరు,**జులై 9 రిపబ్లిక్ న్యూస్** : మామిడి రైతులను నిరంకుశంగా నియంత్రించారని.. మామిడి రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ సీఎం జగన్ అన్నారు. చిత్తూరు పర్యటనలో భాగంగా బంగారపాళ్యంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాన్ని నిద్ర లేపేందుకు ఇక్కడికి వచ్చానని తెలిపారు. జగన్ వస్తున్నాడని తెలిసి, ఇక్కడ 2 వేల మంది పోలీసులను మొహరించి, రైతులను రానివ్వకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. మిగతాది 2లో...

# డిప్యూటి సిఎంతో మాధవ్ భేటీ

### మర్యాదపూర్వకంగా కలుసుకున్న బిజెపి అధ్యక్షుడు





మిగతా 2లో

# నీటి వాటాలపై మీరేం చేశారో..తేలుద్దాం

## నమ్మి ఓట్లేస్తే సీమకు నీళ్ల తరలిస్తారా

- అసెంబ్లీ కాదంటే..మీ ఫామ్ హౌజ్‌లో చర్చకు మేం రెడీ
- నిపుణులను కూడా పిలుద్దాం..వారి సమక్షంలో చర్చిద్దాం
- మాజీ సిఎం కెసిఆర్‌కు సిఎం రేవంత్ సవాల్

హైదరాబాద్,**జులై 9 రిపబ్లిక్ న్యూస్** : తెలంగాణ ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే ..వారిని వంచించేలా కేసీఆర్ నీళ్ళు రాయలసీమకు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు

# భారత్ బంద్ ప్రశాంతం



**న్యూఢిల్లీ, జులై 9 రిపబ్లిక్ న్యూస్** : ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, ఎన్ఎండీసీ లిమిటెడ్, ఖనిజ, ఉక్కు కంపెనీల ఉద్యోగి సంఘాలు, బ్యాంకులు, బీమా కంపెనీలతో సంబంధం ఉన్న సంఘాలు, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగ సంఘాలు సమ్మెలో పాల్గొన్నాయి. యునైటెడ్ కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంస్థలు కూడా సమ్మెకు మద్దతు ఇచ్చాయి.

ఈ బంద్ లో దాదాపు 25 కోట్ల మంది సంఘటిత, అసంఘ టిత రంగ కార్మికులు పాల్గొన్నట్టు అంచనా ఉంది. బంద్ కారణంగా బ్యాంకులు, పోస్ట్, బీమా, రవాణా, పరిశ్రమ, బొగ్గు తవ్వకం నుంచి నిర్మాణం వంటి ప్రధాన రంగాలు ప్రభావితం అయ్యాయి. కార్మిక సంఘాల పిలుపు మేరకు శ్రేణులు రోడ్లపైకి వచ్చారు. భారత్ బంద్ ప్రభావం ఎక్కువగా పశ్చిమబెంగాల్, కేరళ, ఒడిశాలో ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. కేరళలోని కొట్టాయంలో వ్యాపారస్థులు బంద్కు మద్దతు ప్రకటించారు. దుకాణాలు, షాపింగ్ మాల్స్ మూసి ఉంచారు. పుదుచ్చేరిలోబంద్ ప్రభావ ఎక్కువ గానే ఉంది. ఆటోలు. బస్సులు రోడ్లపై రాలేదు. దుకాణాలను్న బంద్ చేసి వ్యాపార స్తులు బంద్కు మద్దతు తెలిపారు.

ఒడిశా రాజధాని భువనేశ్వర్లో సీఐటీయూ ఆధ్వర్యంలో రోడ్లను దిగ్బంధించారు. ఎర్ర జెండాలను చేతపట్టుకొన్న కార్య కర్తలు కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పెద్దపె ట్టున నినాదాలు చేశారు. మోదీ సర్కార్ కార్మికులకు వ్యతిరే కంగా ఆదానీ, అంబానీలకు మద్దతుగా పనిచేస్తోందని ఆరో పించారు. కనీస పెన్షన్ 9వేల రూపాయలు చేయాలన్న తమ డిమాండ్ను పట్టించుకోవటం లేదని మండిపడ్డారు. భారత్ బంద్కు పశ్చిమ బెంగాల్ ఆర్టీసీ బస్సు డ్రైవర్లు వినూత్నంగా సంఘీభావం ప్రకటించారు. సిలిగురిలో ఆర్టీసీ బస్సు డ్రైవర్లు హెల్మెట్లు ధరించి విధుల్లో పాల్గొన్నారు. . జాదవ్పూర్లో జాదవప్పుర్లలో రైలు రై రోకో నిర్వహించారు. ఎర్రజెండాలు పట్టుకొని రైలుట్రాక్పై బైఠాయించిన లెఫ్ట్ కార్యకర్తలు రైళ్ల రాకపోకలను అడ్డుకు న్నారు. మరికొందరు! కొందరు కార్యకర్తలు కొత్త కార్మికచట్టాలను వ్యతి రేకిస్తూ ప్రదర్శన నిర్వహించారు.

## తహవర్ రాణాకు కస్టడీ పొడిగింపు

**● 26/11 ముంబై ఉగ్రదాడి కేసులో నిందితుడు తహవర్ రాణా**

**న్యూఢిల్లీ, జులై 9 రిపబ్లిక్ న్యూస్** :
26/11 ముంబై ఉగ్రదాడి కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న తహవర్ రాణా జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టు మరోసారి పొడిగించింది. బుధవారం ముగిసిన కస్టడీ గడువు నేపథ్యంలో రాణాను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కోర్టు ముందు హాజరుపరచగా, ఆగస్టు 13 వరకు కస్టడీని పొడిగిస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.

ఈ కేసుకు సంబంధించి జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఇటీవల రాణాపై అనుబంధ ఛార్జిషీట్ను దాఖలు చేసింది. దర్యాప్తులో భాగంగా సహ నిందితుడు డేవిడ్ కోల్మన్ హెడ్లీతో రాణా జరిపిన టెలిఫోన్ సంభాషణల రికార్డింగ్లతో సరిపోల్చేందుకు అధికారులు ఇప్పటికే రాణా గొంతు, చేతిరాత నమూనాలను సేకరించారు. దాడుల కోసం లక్ష్యాలను ఎంపిక చేసేందుకు హెడ్లీకి అవసరమైన మ్యాప్లు, సూచనలతో కూడిన చేతిరాత నోట్లను రాణానే అందించాడని ఎన్ఐఏ అనుమానిస్తోంది.

అయితే, ఎన్ఐఏ విచారణలో రాణా తనపై ఉన్న ఆరోపణలను పూర్తిగా ఖండించాడు. ముంబై దాడుల ప్రణాళికతో గానీ, వాటిని అమలు చేయడంతో గానీ తనకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నాడు. తన చిన్ననాటి స్నేహితుడైన హెడ్లీనే రెక్కీ, ప్రణాళిక మొత్తం చూసుకున్నాడని, ఈ దాడికి పూర్తి బాధ్యత అతడిదేనని రాణా తెలిపాడు. విచారణ సమయంలో తాను ముంబై, ఢిల్లీతో పాటు కేరళకు కూడా వెళ్లినట్లు అంగీకరించాడు. ఒక పరిచయస్తుడిని కలిసేందుకే కేరళ వెళ్లినట్లు చెప్పి, ఆ వ్యక్తి వివరాలను అధికారులకు అందించాడు.పాకిస్థాన్ సైన్యంలో వైద్యుడిగా పనిచేసిన రాణాను, ఈ కేసులో విచారణ నిమిత్తం అమెరికా నుంచి భారత్కు తీసుకొచ్చిన విషయం తెలిసిందే.

## ఢిల్లీకి చేరిన కుర్చీ పంచాయతీ..

**● సీఎం సిద్ధూ, డిప్యూటీ సీఎం డీకే హస్తిన పర్యటన**

**న్యూఢిల్లీ, జులై 9 రిపబ్లిక్ న్యూస్** :



కర్ణాటకలో ముఖ్యమంత్రి పదవి మార్పుపై జరుగుతున్న ప్రచారం ఇప్పుడు ఢిల్లీకి చేరింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇద్దరూ ఒకేసారి హస్తినలో పర్యటిస్తుండటంతో రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు ఊపందుకున్నాయి. కొందరు ఎమ్మెల్యేలు నాయకత్వ మార్పును కోరుతున్నారనే వార్తల నేపథ్యంలో, ఇద్దరు కీలక నేతలు కాంగ్రెస్ అధిష్టానంతో సమావేశం కానున్నారనే ప్రచారం ఈ ఊహాగానాలకు ఊతమిస్తోంది.అయితే, ఈ పర్యటన పూర్తిగా రాష్ట్ర అభివృద్ధి పనులకు సంబంధించిందేనని అటు సిద్ధరామయ్య, ఇటు డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన డీకే శివకుమార్, తాను రాష్ట్ర నీటిపారుదల ప్రాజెక్టులకు నిధుల గురించి చర్చించేందుకు వచ్చానని తెలిపారు. మంత్రివర్గంలో ఎలాంటి మార్పులు ఉండబోవని ఆయన తేల్చిచెప్పారు. “సీఎం సిద్ధరామయ్య రక్షణ మంత్రితో సమావేశం కోసం వచ్చారు. మా పర్యటనలన్నీ అభివృద్ధి కోసమే” అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ కోరానని, ఆయన పాట్నా పర్యటన నుంచి తిరిగి రాగానే కలుస్తానని డీకే వివరించారు.మరోవైపు, పార్టీ కర్ణాటక ఇన్చార్జ్ రణ్దీప్ సుర్జేవాలా బెంగళూరులో ఎమ్మెల్యేలతో సమావేశమవుతున్నారు. దీనిపై డీకే స్పందిస్తూ, జిల్లా స్థాయిలో పార్టీని పునర్వ్యవస్థీకరించాలని అధిష్టానం కోరుతోందని, దానిపైనే సుర్జేవాలా కసరత్తు చేస్తున్నారని చెప్పారు. 2023లో కాంగ్రెస్ ఘన విజయం సాధించినప్పటి నుంచి సీఎం పదవిపై చర్చ కొనసాగుతూనే ఉంది. అప్పట్లో కుదిరిందని చెబుతున్న ఒప్పందం ప్రకారమే మార్పు జరగనుందనే వాదనలు వినిపిస్తున్నా, కాంగ్రెస్ దీనిపై అధికారికంగా స్పందించలేదు. నేతలు అభివృద్ధి పనులని చెబుతున్నప్పటికీ, ఒకేసారి ఇద్దరూ ఢిల్లీలో ఉండటం కర్ణాటక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## మంత్రుల తీరుపై సిఎం అసహనం..!

(మొదటి పేజి తరువాయి)
జరుగుతున్న పరిణామాలపై ప్రతి మంత్రీ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గతంలో కాంగ్రెస్ పార్టీతో రాజకీయాలు చేస్తే కేవలం సబ్జెక్టు మాత్రమే ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం దుష్ప్రచారం ఎక్కువైందని, మహిళలపై అసభ్య పదజాలం మాట్లాడుతున్నారని మంత్రులకు సీఎం వివరించారు. ఏడాది వ్యవధిలో నిత్యావసరాల ధరలు గణనీయంగా తగ్గించాం అని సీఎం చంద్రబాబు చెప్పారు. నిత్యావసర ధరలు తగ్గించి ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో మంత్రివర్గ ఉపసంఘం బాగా కృషి చేసిందని ప్రశంసించారు. చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయ్యారన్నారు. ఏపీలో ఏ నిత్యావసర వస్తువు ధర ఎంత మేర తగ్గిందో కేబినెట్లో సీఎం చంద్రబాబు స్వయంగా చదివి వినిపించారు. ఇండోసోల్కి భూములు వద్దని రైతులను రెచ్చగొట్టించిందే వైఎస్ జగన్ అని, అదే జగన్ పరిశ్రమలు తరలిపోతున్నాయ్ అంటూ తన మీడియాలో తప్పుడు రాతలు రాయిస్తున్నాడని మండిపడ్డారు. వైసీపీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని మంత్రులకు సీఎం చెప్పారు.

# మాజీ సీఎం జగన్ రాకతో బంగారు పాళ్యం జనసంద్రం



**బంగారు పాళ్యం ( రిపబ్లిక్ న్యూస్) జూలై 9**
బంగారుపాలెం జన చంద్రంతో జగన్ రాక ప్రజల్లో ఆనంద భాష్మాలు అడుగడుగునా ఆంక్షలు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు పర్యటనకు రాకుండా రైతులను అడ్డుకుంటున్న పోలీసులు
పోలీసులు నిర్బంధనలో బంగారు పాల్యం మార్కెట్ యార్డ్ బంగారుపాలెం వైపు వస్తున్నా వాహనాల్లో బయట ప్రాంతంలో నిలిపివేస్తున్న పోలీసులు
రైతులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను నిర్బంధించారు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్
ఇది చాలా అప్రజా స్వామీకం ఇంత దారుణం కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రజాభిప్రాయం తెలియజేశారు మా నాయకుడిని మేము చూడటానికి వెళితే ఆపిస్తున్న పోలీసులు పై అందరూ కలిసి తిరగబడితే ఏం చేస్తారు చూద్దాం అంటున్న ప్రజలు ఆలోచించండి పోలీసులకి వదిలేస్తాం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కేవలం 500 మంది రైతులు మాత్రమే నష్టపోయారన జీవో విధిస్తున్నారు ప్రజా అభిప్రాయం దీనిని జెడ్ ప్లస్ జెడ్



సెక్యూరిటీ ఇవ్వడమా అంటారా జగన్ రక్షణ కోసం లేని రోపార్టీ మరోసారి భద్రత వైపుల్యం జెడ్ ప్లస్ పద్ధతి కలిగిన జగన్ సరిపడా భద్రతను కల్పించని కూటమి ప్రభుత్వం వైసిపి నాయకులు తెలియజేయడం మాజీ ముఖ్యమంత్రి గారు వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు బంగారుపాలెం పర్యటన విచ్చేసిననేపథ్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు ఆయనపై అభిమానంతో చూడడానికి వస్తే వారిపై ఇంత అరేచకమా ఆయన సరే జగనన్న పై ఉన్న అభిమానాన్ని ఎవరు ఆపలేరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వీడేది,లేదు ఎవరి ప్రోత్సవలం తో అధికారులు ఇలాంటి చర్యలు తీసుకుంటున్నారు జగనన్న పై అభిమానంతో వచ్చిన యువకునిపై కచ్చ కట్టి ఇలా చేయడం ఎంతవరకు న్యాయమంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## మామిడి రైతులను పట్టించుకోని ప్రభుత్వం

(మొదటి పేజి తరువాయి)
రైతులు ఇక్కడికి రాకుండా బెదిరించారని.. చివరకు టూవీలర్లపై వచ్చిన వారిని కూడా అడ్డుకున్నారన్నారు. ఇక్కడికి కేవలం 500 మంది మాత్రమే రావాలని ఎందుకు అన్నారు. ఎందుకీ ఆంక్షలు అని ప్రశ్నించారు. అయినా ఇక్కడికి వేల మంది రైతులు వచ్చి, వారి ఆవేదన చెప్పుకున్నారని.. ఏ పంటకు కనీస గిట్టుబాటు- ధర లేదన్నారు. వరికి కూడా ధర లేదని.. కనీసం రూ.300కు తక్కువకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. వరి, పెసర, జొన్న.. చివరకు మామిడి రైతులకు కూడా కనీస గిట్టుబాటు ధర రావడం లేదని.. ఒక్క మన రాష్ట్రంలో తప్ప, వేరే రాష్ట్రంలో అయినా కిలో మామిడి రూ.2కి దొరుకుతుందా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి నా సూటి ప్రశ్న. ఎందుకు ధర లేదు? అని జగన్ ప్రశ్నించారు. ఇదే మామిడికి మా ప్రభుత్వ హయాంలో కిలో రూ.22 నుంచి రూ.29 వరకు అమ్ముకున్నారని గుర్తు చేశారు. కొనుగోళ్లలో ఎందుకంత జాప్యం? అని చంద్రబాబు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.. ‘ఏటా మామిడి కొనుగోలు ఉంటు-ంది. దాన్ని మే మొదటి వారంలో మొదలుపెట్టాలి. కానీ, ఆ పని ఎందుకు చేయలేదు? జూన్ రెండో వారం తర్వాత మామిడి కొనుగోలు చేయడంతో.. మొత్తం పంట మార్కెట్ను ముంచెత్తింది. దీంతో కంపెనీలు ధరలు తగ్గించాయి. దీంతో మామిడి రైతులకు దిక్కు తోచడం లేదు. చిత్తూరు జిల్లాలో 52 పల్ప్ కంపెనీలు ఉన్నాయి. కానీ రైతులకు ధర రావడం లేదు. నిజంగా ఆ ధరకు ఎంత పంట కొన్నారు. కానీ, ఈ ప్రభుత్వం కంపెనీలు కిలోకు రూ.8 ఇస్తుంటే, ప్రభుత్వం మరో రూ.4 చొప్పున ఇస్తోందని చెబుతున్నారు. మరి ఇక్కడ ఆ ధరకు ఎంత పంట అమ్ముడుపోయింది. అదే పొరుగున్న ఉన్న కర్ణాటకలో కుమారస్వామి కేంద్రానికి లేఖ రాస్తే.. కిలో మామిడి రూ.16 చొప్పున కొన్నారు. ఇక్కడ 76 వేల మంది రైతులు మామిడి సాగుమీద బతుకున్నారు. 6.45 లక్షల టన్నుల పంట పండింది. ఇక్కడ 2.20 లక్షల ఎకరాల్లో మామిడి సాగు చేశారు. నాడు కిలో రూ.29. మరి నేడు? మా ప్రభుత్వ హయాంలో కిలో మామిడి రూ.29 కి కొంటే, ఇప్పుడు కనీసం రూ.12 కూడా రావడం లేదు. ఇంకా రైతులకు ఇన్పుట్ సబ్సిడీ కూడా అందడం లేదు. నాడు ఆర్బీకే వ్యవస్థ ప్రతి అడుగులో రైతులకు తోడుగా ఉండేవి. కానీ, ఈ ప్రభుత్వం ఆ వ్యవస్థను నిర్వీరం చేసింది. ఇవాళ అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయి. ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. ఇప్పటి-కై-నా ప్రభుత్వం మొద్దు నిద్ర వదలాలి. మొత్తం పంటను ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేసి, మామిడి రైతులను ఆదుకోవాలి. లేని పక్షంలో రైతుల పక్షాన నిలబడి పోరాడుతాం. ఇదే నా హెచ్చరిక. అసలు మీరు మనుషులేనా?. ప్రభుత్వం ఇంత క్రూరంగా వ్యవహరిస్తోంది. ఎందుకు రైతులను రానీయకుండా అడ్డుకుంటోంది? దాదాపు 1200 మంది రైతులను అదుపులోకి తీసుకున్నారు. ఇక్కడ ఒకరి తల పగలగొట్టారు. అసలు మీరు మనుషులేనా? ఎవరికి ఏ సమస్య వచ్చినా జగన్ పలుకుతున్నాడు. మిర్చి, పొగాకు, మామిడి రైతుల సమస్యలపై జగన్ మాత్రమే మాట్లాడుతున్నాడు. ఇంకా ఎవరికి ఏ సమస్య వచ్చినా, జగన్ ముందు ఉంటున్నాడు. వచ్చేది జగన్ ప్రభుత్వమే. ఇది గుర్తు పెట్టుకోండని జగన్ వ్యాఖ్యానించారు.

## రాజధాని నిర్మాణ వేగమే లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)
. తోట చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇవ్వాలనే ప్రతిపాదనకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది. అమరావతిలో వరల్డ్ ఎకానమీ ఫోరం నిర్మాణ ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. కుళాయి నీరు అందించేందుకు రూ.10వేల కోట్ల రుణాల సమీకరణకు క్యాబినెట్ అనుమతి ఇచ్చింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు ద్వారా రూ.4వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని భావిస్తున్నాం. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు అదనంగా 790 ఎకరాల స్థల సేకరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ స్పేస్ పాలసీ 2025-30కి మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. వైకాపా ప్రభుత్వం గ్రీన్ట్యాక్స్ను దారుణంగా పెంచింది. దాన్ని రూ.3వేల వరకు తగ్గించాం అని పార్థసారథి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతాంగానికి కేబినెట్ తీపి కబురు చెప్పింది. ధాన్యం పాత బకాయిలు రూ.1000 కోట్లలో రూ. 672 కోట్ల నిధులు విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ నగదును 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ నిధులు రైతుల ఖాతాల్లో వేసే బాధ్యతను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్కి ప్రభుత్వం అప్పగించింది. అందుకోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రజా పంపిణీ అవసరాల కోసం పౌరసరఫరాల సంస్థ ద్వారా గత రబీ సీజన్లో ప్రభుత్వం ధాన్యాన్ని సేకరించింది. ఆ క్రమంలో మద్దతు ధరను రైతుల ఖాతాల్లో జమ చేయడంలో జాప్యం జరిగింది. దీంతో రైతులు ఆందోళన చెందారు. ఈ నేపథ్యంలో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్సీడీసీ) నుంచి ఏపీ మార్క్ఫెడ్ ద్వారా రూ.1,000 కోట్లు- రుణం తీసుకోవడానికి అనుమతిస్తూ జులై 4వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నిధులు వచ్చిన వెంటనే ధాన్యం బకాయిలను రైతుల ఖాతాల్లో జమ చేసేలా పౌరసరఫరాల సంస్థ అధికారులు చర్యలు చేపట్టనున్నారు. దీంతో ఈ వారంలోనే రైతుల ఖాతాల్లో ఈ ధాన్యం బకాయిల సొమ్ము జమ కానుందని తెలుస్తుంది. మరోవైపు ఈ రోజు ఉదయం రాజధాని అమరావతిలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ఇదే అంశంపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. రైతులకు ధాన్యం కొనుగోళ్ల బకాయిలు రూ.672కోట్లు- విడుదలకు మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ నిర్ణయం ద్వారా దాదాపు 32 వేల మంది రైతులకు ఈ నిధులు మంజూరు ద్వారా లబ్ది చేకూరుతోందన్నారు. 24 గంటల్లో రైతుల ఖాతాల్లో పెండింగ్ బకాయిలు జమ చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు.

## నీటి వాటాలపై మీరేం చేశారో.. తేలుద్దాం

(మొదటి పేజి తరువాయి)
కదా.. తెలంగాణలో ఆయనకట్టు- ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు. నల్గొండకు కోతలు... రంగారెడ్డి కి నీళ్ళు ఇవ్వలేదన్నారు.. గోదావరి నీళ్లు రాయలసీమ తీసుకుపోతే తప్పులేదని అన్నారని చెప్పారు. పొద్దున్న క్లబ్.. రాత్రి ఐతే పబ్బుల్లో చర్చ చేయాలని చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.. కేసీఆర్.. మీ సుదీర్ఘ అనుభవం తీసుకుంటామని సీఎం పునరుద్ఘాటించారు. మీరు ఏ రోజు చెప్తే.. ఆ రోజు సభ పెడతామని.. స్పీకర్ అనుమతితో నిపుణులను పిలిచే వెసులు బాటు చేస్తామన్నారు. రాజకీయాల్లో ఎలా ఉన్నా.. నిపుణుల అభిప్రాయాలు కూడా సభ నుంచి ప్రజలకు తెలియాలన్నారు.. కేసీఆర్.. ఎప్పుడు అంటే అప్పుడు సభ పెడతామని పునరుద్ఘాటించారు. 9 ఏళ్లలో మీరు చేసిన నిర్ణయాలు.. ఏడాదిన్నర లో మేము చేసిన ప్రయత్నాలు సభలో చర్చ పెడదామన్నారు. మంచి వాతావరణంలో చర్చ చేద్దామని.. ఎవరి గౌరవానికి భంగం కలగకుండా చూసే బాధ్యత తనదని సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్...మీరు రండి. నిపుణులను పిలుస్తాం. మా డాక్యుమెంట్ సభలో పెడతాం. మీరు సూచన చేయండి.. అవసరం అనుకుంటే మార్చుకుంటాం. కేసీఆర్.. ప్రతిపక్ష నాయకుడు. ఆయన ఆరోగ్యం బాగుండాలి అని నేను కోరుకుంటున్న. ఆయన కొడుకు మాత్రం నేనున్న అంటారు. మీ కుటుంబ సభ్యుల లొల్లి ఉంటే కుల పెద్దల్లో.. ఇంటి పెద్దల్లో కూర్చొని మాట్లాడుకోండి. ఎర్రవల్లి ఫామ్ హౌస్ కి మా మంత్రులను పంపిస్తా. కేసీఆర్ ఆరోగ్యం సహకరించక పోతే కుర్చీలో కూర్చోండి. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాక్ అసెంబ్లీ పెడదాం. మంత్రులు వద్దు అంటే... నేనే వస్తా. క్లబ్బులు.. పబ్బులకు మేము దూరం. చదువుకునే రోజుల నుండి మేము దూరం. గంజాయి బ్యాచు లను అణచివేతకు మెమో వ్యవస్థ ఏర్పాటు చేశాం. ఐతే అసెంబ్లీ.. లేదంటే మండలి... కాదు కూడదు అంటే ఎర్రవెల్లి ఫార్మ్ హౌస్ కి వస్తా. కానీ పబ్బులకు రాను. ఎవరు పెరిగిన వాతావరణం... వాళ్ళను అటు-ఆలోచించేలా చేస్తుంది. మేము ఊర్లో పెరిగినం. హరీష్ రావు.. శ్రీధర్ బాబుకి ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. ప్రజా భవన్...ప్రజలది. మేము వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడటం లేదు. పాత పది జిల్లాలలో ప్రజలకు వివరించేలా సమావేశాలు పెట్టండి. కడియం శ్రీహరి.. కేకే.. కోదండరాం లాంటి వాళ్ళు చర్చ చేయండి. ఏపీ సీఎం వరద జలాల తీసుకు పోతాం అంటున్నారు. మా నల్గొండ కు..రంగారెడ్డి కి వరద జలాల మేము తీసుకుపోతే మీకు ఏం నష్టం. వరద జలాల లెక్క తేల్చి వాడుకుందాం. మేము వాడుకున్నాకా వరద ఉందా..బురద ఉందా అని తెలుస్తుంది. కాళేశ్వరం కూలింది కాబట్టి మీకు వరద కనిపిస్తుంది. మీకు ఇన్ఫ్లుయెన్స్ ఉంది కదా అని మోడీ దగ్గరికి పోతా అంటే ఎలా? డైరెక్ట్ సుప్రీం కోర్టు కేసులు తీసుకోదు. మేము మా బాధ చెప్పుకుంటున్నాం. ఏది కాదన్నప్పుడు మా వ్యూహం మాకు ఉంటదని సీఎం రేవంత్రెడ్డి వ్యాఖ్యానించారు.

## డిప్యూటీ సిఎంతో మాధవ్ భేటీ

**మర్యాదపూర్వకంగా కలుసుకున్న బిజెపి అధ్యక్షుడు**



అమరావతి,**జులై 9 రిపబ్లిక్ న్యూస్** : మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కలిశారు. ఏపీ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత మర్యాదపూర్వకంగా డిప్యూటీ సీఎంను కలిశారు. ఈ సందర్భంగా మాధవ్కు పవన్ శాలువా కప్పి శుభాకాంక్షలు చెప్పారు. ఈ భేటీలో ఇద్దరు పలు కీలక రాజకీయ అంశాలపై చర్చించారు. కూటమి కార్యాచరణ, ప్రభుత్వంలో భాగస్వామ్యం, రాజకీయ సమన్వయంపై నేతలు చర్చించారు. జనసేన-బీజేపీ మిత్రపక్షాల మధ్య సమన్వయం పెంచే దిశగా చర్చలు జరిగినట్లు- తెలుస్తోంది.బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఏపీ బీజేపీ అధ్యక్ష పదవికి మాధవ్ ఒక్కరే నామినేషన్ వేసిన విషయం తెలిసిందే. మాధవ్కు బీజేపీ, దాని అనుబంధ సంస్థల్లో పనిచేసిన అనుభవం ఉంది. మొన్నటివరకు ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న మాధవ్.. గతంలో శాసన మండలిలో బీజేపీ ఎ÷-లోర్ లీడర్గా పనిచేశారు. ఆర్ఎస్ఎస్, బీజేవైఎంలో బాధ్యతలు నిర్వర్తించారు. బీజేపీ సీనియర్ నేత, దివంగత చలపతిరావు కుమారుడు మాధవ్ అన్న విషయం తెలిసిందే.

# రాష్ట్రవ్యాప్తంగా జులై 10న మెగా పీటీఎం 2.0

## జిల్లాలో ఏర్పాట్లు పూర్తి : డీఈవో శ్యాముల్ పాల్







**కర్నూలు, ప్రతినిధి జులై 09(రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్ర వ్యాప్తంగా జూలై 10న నిర్వహించనున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ (పీటీఎం 2.0) కు ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా విద్యాశాఖాధికారి శ్యాముల్ పాల్ రిపబ్లిక్ కు బుధవారం తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్రను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని ఆయన వివరించారు.కార్యక్రమం విజయవంతం కావాలన్న ఉద్దేశంతో డిప్యూటీ ఈవోలు, ఎంఈఓలు, ఎంపీడీవోలు, తహశీల్దార్లతో సమన్వయంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారని తెలిపారు.ఈ సందర్భంగా “గ్రీన్ పాస్ పోర్ట్” పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. తల్లి పేరుతో విద్యార్థులు మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు తల్లిదండ్రులకు అందజేయాలని, పాఠశాల పనితీరు, విద్యా ప్రణాళికలపై చర్చించాలన్నారు.అంతేగాక డ్రగ్స్ వ్యతిరేక అవగాహన, మానసిక ఆరోగ్యం, తల్లిదండ్రుల సూచనల సేకరణ వంటి అంశాలపైనా దృష్టి పెట్టాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని “శుభ దిన్ భోజనం” పేరుతో ప్రత్యేకంగా అందించాలని డీఈవో ఆదేశించారు. కమిటీలు ఏర్పాటు చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు.

### ప్రత్యేక ఆకర్షణలు

- విద్యార్థులతో స్వయంగా తయారు చేయించిన ఆహ్వాన పత్రికలు పంపిణీ
- ప్రజాప్రతినిధులు, పూర్వవిద్యార్థులకు ఆహ్వానం
- ప్రతిభావంతులైన విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డులు
- తల్లులకు రంగవల్లుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్ వంటి ఆటలు
- “తల్లికి వందనం” పేరుతో తల్లుల పాదాలకు నమస్కారం కార్యక్రమం
- గ్రీన్ పాస్ పోర్ట్ - అమ్మ పేరుతో మొక్క:




# కర్నూలో జాబ్ మేళా



**కర్నూలు ప్రతినిధి జులై 9 ౦రిపబ్లిక్ న్యూస్)** జిల్లా ఉపాధి కార్యాలయం, కర్నూలు ఆధ్వర్యంలో 11.07.2025న శుక్రవారం ఉదయం 10.00 గంటలకు జిల్లా ఉపాధి కార్యాలయము, కర్నూలు జిల్లా నందు కంపెనీతో ఉద్యోగ మేళా నిర్వహించడం జరుగుతుంది. అభ్యర్థులు మీ యొక్క విద్యార్హతలకు సంబందించిన ధ్రువ పత్రాలు, ఫొటోస్, తీసుకుని రావలెను. ఆసక్తి గల అభ్యర్థులు ఉద్యోగ మేళా లో పాల్గొని మీ అర్హతకు తగిన ప్రైవేటు ఉద్యోగం పొందవలసింది గా జిల్లా ఉపాధి అధికారిణి, పి. దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ అభ్యర్థులు మీ యొక్క వివరములను **www.ncs.gov.in** నందు రిజిస్టర్ చేసుకోగలరు.

## కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి :సి ఐ టి యూ




**పాణ్యం, ప్రతినిధి, జులై,09,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

పాణ్యం మండలంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త కార్మిక సమ్మె మండల కేంద్రంలో సాధికా నా నుండి నిరసన ర్యాలీ చేపట్టి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు . కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కే భాస్కర్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 గంటలకు పెంచడం యజమానులకు కార్పొరేట్లకు అనుకూలంగా మార్చే ప్రయత్నం చేస్తుందని కార్మికులు కలిసికట్టుగా పోరాడతారని తెలిపారు అంగన్వాడీ యూనియన్ నాయకురాలు వెంకటమ్మ ఆశ యూనియన్ నాయకురాలు శుభ రత్నమ్మ .సునంద సుశీలమ్మ లు మాట్లాడుతూ స్కీం వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలు కల్పించాలని కోరారు కనీస వేతనాలు ఇచ్చి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కార్మిక కర్షక వ్యతిరేక విధానాల పంపిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు పోరాడాలని కోరారు కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ ఆయాలు ఆశ వర్కర్లు ఆటో కార్మికులు వెంకటమ్మ మరియమ్మ అభిషేకంలో తులసి సునంద ఆటో యూనియన్ నాగరాజు నాయకులు రంగా హమాలి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదంగా నిర్వహించారు

# ఓర్వకల్లులో ప్రజా సంఘాల ర్యాలీ

**ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ 09)**

9-7-2025 కార్మికులకు నష్టం కలిగించే నాలుగు రెబల్ కోడ్లను రద్దు చేయాలి, ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాల చట్టం అమలు చేయాలి, రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి కౌలు రైతులకు రక్షణ కల్పించాలి, ప్రభుత్వ రంగానికి ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టడం మానుకోవాలి, బుధవారం రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సమ్మె సందర్భంగా ఓర్వకల్లు ప్రజా సంఘాల కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి అనంతరం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్ మధుసూదన్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న, సిఐటియు మండల నాయకులు వి సుధాకర్, కెవిపిఎస్ మండల నాయకులు మద్దిలేటి, రామకృష్ణ, డివైఎఫ్ ఐ మండల నాయకులు మహేష్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు కర్షకులు దేశ ప్రజలపై విపరీతమైన బాణాలు మోపుతూ నిర్బంధనాన్ని కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు స్వతంత్రానికి



ముందు తర్వాత కార్మికులు కర్షకులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను మార్పు చేసి నాలుగు లేబర్ కోడ్లను మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకొచ్చి బడా కార్పొరేట్ సంస్థలకు కంపెనీలకు వుడుగా చేస్తున్నారని విమర్శించారు నూటికి 70 శాతం మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తుంటే ఆ వ్యవసాయంలో గిట్టుబాటు ధర రాక పంటలు సక్రమంగా పండగ 46 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోతుంటే నరేంద్ర మోడీ ప్రభుత్వాం నిమ్మకు నీరెత్తినట్లు ఒక్క పైసా కూడా రైతులకు రుణాలను మాఫీ చేయలేదని అన్నారు కానీ ఒక శాతం ఉన్న బడా కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తున్నారని విమర్శించారు, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు కార్మికుల పట్ల సానుకూలంగా స్పందించి నాలుగు లేబల్ కోడ్లను రద్దుచేసి ప్రభుత్వ రంగాల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతన 26 వేల



రూపాయలు ఇవ్వాలని వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలని రైతుల రుణాలను మాఫీ చేయాలని రైతులు పండించిన పంటల గిట్టుబాటు ధర కల్పించాలని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల కార్యకర్తలు మాసుం భాష, దస్తగిరి, దానమయ్య, కృష్ణుడు, అమ్మాలి కార్మిక సంఘం నాయకులు కేశాలు, ఎల్ల రాజు, సలాం భాష, వెంకటేశ్వర్లు, బొజ్జన్న, శేషయ్య కృష్ణా విష్ణు ఆశా వర్కర్స్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ.

### అను నినాదంతో మండలంలో విస్తృత స్థాయి ప్రచారం లో మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి.



**పాణ్యం ప్రతినిధి, జులై 09,(ప్రజారిపబ్లిక్ న్యూస్),**

పాణ్యంనియోజకవర్గం లోని,వైయస్ఆర్ సీపీ పార్టీ కి,చెందిన పాణ్యం మండల ఎంపీపీ, వైస్ ఎంపీపీ, సర్పంచులు,ఎంపిటీసీలు, కార్యకర్తలు గ్రామ ప్రజలు, నాయకులు,సోషియల్ మీడియా విభాగం,ప్రతి ఒక్కరు మాట్లాడటం జరిగింది.ఈ రోజు నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి బాబు షూరిటీ మోసం గ్యారెంటీ నినాదం పై ప్రసంగించారు. వీరితో పాటు మాజీ జెడ్పిటిసి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు.సద్దల. సూర్యనారాయణ రెడ్డి, పాణ్యం మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కరుణాకర్ రెడ్డి,అన్ని గ్రామాల సర్పంచులు వీరితో పాటుటియుసి.అధ్యక్షులు చాంద్ బాషా, మైనారిటీ అధ్యక్షులు జాకిర్ హుసేన్ పాల్గొన్నారు.

## కూటమి పాలనలో అభివృద్ధి పథంలో రాష్ట్రం

### -పాణ్యం ఎమ్మెల్యే , గౌరు చరిత రెడ్డి



**కల్లూరు,ప్రతినిధి,09జులై, (ప్రజారిపబ్లిక్ న్యూస్)**

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో బుధవారం కల్లూరు అర్బన్ 26 వ వార్డ్ సవారమ్మ గుడి, విఠల్ నగర్ నందు కాలని లలో ముందుగా కాలని ప్రజలు ఎమ్మెల్యే గారికి భారీ పూల మాలతో స్వాగతం పలికారు,అనంతరం ఎమ్మెల్యే చేతులు మీదుగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు,అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికీ పర్యటించారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలో సాధించిన విజయాలు,సూపర్ సిక్స్ పథకాల అమలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను ప్రతీ ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలతో మమేకమై యోగక్షేమాలు తెలుసుకున్నారు. తల్లికి వందనం నిధులు అందాయా, దీపం 2.0 ఉచిత గ్యాస్ సిలిండర్ అందుతోందా, నీటి సరఫరా సక్రమంగా జరుగుతోందా అని ఆరా తీశారు. రాబోయే నాలుగేళ్లలో గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామనీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి తెలిపారుఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి,వార్డ్ నాయకులు చరణ్ కుమార్ యాదవ్, అనిల్,నరేష్,ప్రసాద్,రవి, వెంకట వెంకట స్వామి,సుంకన్న,ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు ఎస్ ఫిరోజ్,నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్,జిల్లా కార్యదర్శి కేతురు మధు,మరియు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల హక్కులకు పునరుజ్జీవన కావాలి

## సార్వత్రిక సమ్మెకు మద్దతుగా యునైటెడ్ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో నిరసన

**కర్నూలు, ప్రతినిధి జూలై 9 : (రిపబ్లిక్ న్యూస్)**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక కోడ్‌లను వ్యతిరేకిస్తూ బుధవారం కర్నూలులో జర్నలిస్టులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. యునైటెడ్ జర్నలిస్టు ఫోరం (యూజీఎఫ్) ఆధ్వర్యంలో కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. జర్నలిస్టుల వేతన భద్రత, ఉద్యోగ హక్కులు, రక్షణ, చట్టబద్ధ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన సార్వత్రిక సమ్మెకు మద్దతుగా జిల్లా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా కమిటీల నేతలు కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ఆందోళన శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.జర్నలిస్టుల వేతన చట్టాలు, భద్రతా ప్రమాణాలు, ఉద్యోగ హామీ చట్టాలు మళ్లీ అమలులోకి రావాలని, వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించాలని, కార్మిక చట్టాలను




యథాతథంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మౌలిక హక్కులపై కేంద్ర ప్రభుత్వం దాడి చేస్తోందని, మీడియా వర్గాలు తీవ్రమైన ఒత్తిడులు ఎదుర్కొంటున్నాయని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యూజీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దండు విద్యాసాగర్, కార్యదర్శి చంద్రమోహన్, వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు నీలం సత్యనారాయణ, చిన్న రామాంజనేయులు, జిల్లా గౌరవాధ్యక్షులు యూసఫ్ ఖాన్, ప్రసాద్, నాయకులు వద్దేమాన్ విజయ్, పరమేష్, విజయ్ కరణ్, వరప్రసాద్, రాయలసీమ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నీలం సత్యనారాయణ, చిన్న రామాంజనేయులు, విద్యాసాగర్, చంద్రమోహన్, శ్రీనివాసులు మాట్లాడుతూ... “కేంద్రం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి. జర్నలిస్టుల హక్కులను హరిస్తున్న విధానాలను ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొనాలి” అని అన్నారు. జర్నలిస్టులు ఒకతాటిపై ఉండి, చట్ట పరిరక్షణ కోసం పోరాడాలనిపిలుపునిచ్చారు.

## కూటమి ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ నిధులు వెంటనే విడుదల చేయాలి

### :-ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు అధ్యక్షుడు ఏనముల.రాజకుమార్



**నందికొట్కూరు జూలై-9 రిపబ్లిక్ న్యూస్:-** ఎస్సీ కార్పొరేషన్ నిధులు వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు అధ్యక్షులు ఏనుమల.రాజ కుమార్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దగ్గర ఏర్పాటుచేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు అధ్యక్షుడు ఏనముల. రాజకుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా ఎస్సీ కార్పొరేషన్ నిధులు విడుదల చేయకుండా కాలయాపన చేయడం వలన, ఘోర పరాజయం చూపిన విషయం తెలిసిందే, అయితే కూటమీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఎస్సీ కార్పొరేషన్ నిధులను నిరుద్యోగ యువతకు కేటాయించి ఆర్థికంగా దోహద పడేందుకు కృషి చేస్తామని మార్చి నెలలో వెబ్సైట్ ఓపెన్ చేసి ఐదు రోజుల తిరగకముందే క్లోజ్ చేయడం జరిగిందన్నారు. ఊరించి ఆశ చూపి, వెన్ను విరచడం ఫోటో ప్రభుత్వానికి వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. నాలుగు నెలలు గడిచిన ఎస్సీ కార్పొరేషన్ సంబంధించిన నిధులు గురించి, కూటమి ప్రభుత్వం ఎక్కడ ప్రస్తావించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు చెప్పిన సూపర్ సిక్స్ పథకాల హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసప్ప, బుద్ధిష్టి బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు చిరంజీవి, విజయ్, తదితర మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా ఉపాధికై ఉద్యమిద్దాం...

## కర్నూలులో జరుగు డివైఎఫ్ఐ జిల్లా మహాసభలు జయప్రదం చేద్దాం...

**దేవనకొండ జూలై 09 ( రిపబ్లిక్ న్యూస్ ) :**

అందరికీ విద్య ఉపాధికై ఐక్యంగా ఉద్యమిద్దమని బూటకపు హామీలతో గద్దెనెక్కిన ప్రభుత్వాల వైఖరిపై యువత పోరాటాలకు సిద్ధంగా ఉండాలని భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర కోరారు.... బుధవారం నాడు స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో డివైఎఫ్ఐ మండల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు యన్ .పెద రాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, సిఐటియు మండల కార్యదర్శి అశోక్, రైతు సంఘం జిల్లా నాయకులు సూరి లు మాట్లాడుతూలి 1980 నవంబర్ లో భారత ప్రజాతంత్ర యువజన సంఘం ఆవిర్భవించినప్పటి నుంచి స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్,అల్లూరి సీతారామరాజు,అంబేద్కర్ వంటి మహనీయుల స్ఫూర్తితో డివైఎఫ్ఐ పనిచేస్తుందని వారు తెలిపారు.దేశంలో ప్రధానంగా యువతీ,యువకులను కూడగట్టి విద్య ఉపాధి మౌలిక సదుపాయాలపై ఉద్యమిస్తుందని వారు పేర్కొన్నారు యువత మంచి మార్గంలో నడిపించడానికి నిరంతరం పనిచేసే సంఘం డివైఎఫ్ఐ అని,స్థానికంగా ప్రభుత్వమే పరిశ్రమలు ఏర్పాటు చేసి చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు



కల్పించాలని పోరాడే సంఘం డివైఎఫ్ఐ అని వారు తెలిపారు.ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో పాలకుల విధానాల వల్ల రోజురోజుకి నిరుద్యోగం పెరిగిపోతుందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్,కార్పొరేట్ పరం చేయడం వల్ల డిగ్రీలు,పీజీలు,బిటెక్ లు చేసిన యువత స్థానికంగా పరిశ్రమలు లేక వారి చదువుకు తగ్గ ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లి బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని,దూర ప్రాంతాలకు వెళ్లలేని వారు కూలిపని చేసుకుంటూ,ఆటోలు వేసుకుంటూ రకరకాల పనులు బతుకుతున్నారని వారు తెలిపారు.చెడు వ్యసనాల వైపు వెళు తున్నారని,ప్రధానంగా డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని దీనికి ప్రధాన కారణం ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగం పెరిగిపోవడం అని వారు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటికరణ , కార్పొరేటికరణను వెంటనే ఆపాలని వారు డిమాండ్ చేశారు.అలాగే స్థానికంగా గ్రామాలలో గాని వార్డులలో గాని ప్రజలు ఎదుర్కొంటున్న టువంటి సమస్యలపై డివైఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని భవిష్యత్తులో యువత సహకారంతో డివైఎఫ్ఐ బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు.



### నూతన మండల కమిటీ ఎన్నిక

అనంతరం డివైఎఫ్ఐ నూతన మండల కమిటీని 15 మందిని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడు గా మహేంద్ర కార్యదర్శిగా శ్రీనివాసులు ఉపధ్యాక్షులు గా కోటకొండ బిన్నేల , మహేష్, రాయుడు,నాగేంద్ర, సహాయ కార్యదర్శులుగా చిన్న వీరేంద్ర నాయుడు, ముత్యాల రాజు, కిరణ్, కోశాధికారి గా అనిల్ , 8 మందిని కమిటీ సభ్యులు గా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజు, రాజా, రాము,మా భాష,డివైఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# నందిగామలో జరిగిన జర్నలి స్టుల ప్రదర్శన విజయవంతం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 9 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామలో జరిగిన జర్నలి స్టుల ప్రదర్శన విజయవంతం ఎపి వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేష న్ నాయకులు ఆకుల వెంకట నారాయణ నందిగామ జులై 9వ తేదీన సార్వత్రిక సమ్మె లో భాగంగా నందిగామ లో బుధవారం నందిగామలో జర్నలిస్టుల ప్రదర్శన జయప్రదం అయింది. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఆకుల వెంకటనారాయణ బుధవారం మీడియాతో మాట్లాడుతూ జర్నలిస్టులు చట్టం వేతన చెల్లింపు చట్టాలను పునరుద్ధరిం చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ను డిమాండ్ చేశారు. జర్నలిస్టు లపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలన్నారు. నందిగామ రెవిన్యూ డివిజన్ పరిధిలో కొంత మంది జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు తక్షణమే తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నందిగామ లో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వంలో తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయిం చాలని కోరారు. జర్నలిస్టు రక్షణ కొరకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్




చేశారు. జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అక్రిడేషన్ కమిటీలో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఏపీ బీజేఏలకు ప్రాతినిధ్యం కల్పించిందని తక్షణమే ఉత్తర్వు లు జారీ చేయాలని కోరారు. జర్నలిస్టులపై జరిగే దాడులను అరికట్టేందుకు హోమ్ మంత్రి శాఖ ఆధ్వర్యంలో హై పవర్ కమిటీ జిల్లా పోలీసు అధికారు లతో కూడిన కమిటీలు నామ మాత్రంగా ఉన్నాయని వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కు 50 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని కోరారు. మీడియా అకాడమీ బలపితం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేట సమాచార శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టు జర్నలిస్టులకు ఇవ్వాల్సిన అవార్డులను కొన్ని సంవత్సరా లకు ఇవ్వడం లేదని తక్షణమే జర్నలిస్టులు అవార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, జర్నలిస్టు లకు కార్మిక బీమా సదుపాయం గుర్తింపు చేయాలని, ఆరోగ్య భీమా సదుపాయం కూడా అమలు చేయాలని కోరారు. జర్నలిస్టులకు వయ్సోభారం నిండిన తర్వాత వారి యొక్క స్థితిగతులను అవసరాలను దృష్టిలో పెట్టుకొని మండల కేంద్రాల్లో వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలని కోరారు. అసంఘటి త రంగంలో పని చేస్తున్న అంగ నవాడీ, మద్యాహ్నం బోజన ఏజెన్సీ, ఆశా వర్కర్స్, ఇంజనీ రింగ్ కార్మికులు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులందరికీ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్, అంగనవాడీ వర్కర్స్ కు ప్రభుత్వం పెట్టిన యాప్స్ తక్షణ మే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టు సంఘ నాయకులు వి.రవి శేఖర్, ఎం. శ్రీనివాసరావు, మీరా, సురేష్, రాజా, సుభాని తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన తిరుపతమ్మ ను అభినందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 9 (రిపబ్లిక్ న్యూస్)**
కర్ణాటక రాష్ట్రం, దావనగిరిలో గత నెల 23 వ తేదీ నుంచి జరిగిన జాతీయ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించిన జగ్గయ్యపేట చెరువు బజారు నకు చెందిన ఎం. తిరుపతమ్మ జూనియర్ బాలికలు విభాగంలో ఓవరాల్ పసిడి పథకాన్ని కైవసం చేసుకుంది. 63 కేజీల కేటగిరిలో



తలపడి స్క్వాడ్ లో 202.5 కేజీలు, బెంచ్ ప్రెస్ లో 105 కేజీలు, డెడ్ లిఫ్టులో 185 కేజీలతో మొత్తం 492.5 కేజీల బరువు ఎత్తి ఓవరాల్ ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్యని వారి నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తిరుపతమ్మకు మెడల్స్, సర్టిఫికెట్ అందజేసి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్ర మంలో మైనేని రాధాకృష్ణ, మల్లెల కొండయ్య, గాలం శ్రీను, గుమ్మ వెంకటేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# దాసు మృతదేహానికి నివాళులర్పించిన సామినేని ఉదయభాను



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 9 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట మండలం, జయంతిపురం గ్రామ పంచాయితీ 6 వార్డు మెంబర్ దాసరి చిన వెంకటేశ్వర్లు (దాసు) నందిగామ మండలం పల్లగిరి గ్రామంలోని మట్టి క్వారీ నందు ప్రమాదవశాత్తు మరణించారన్న విషయాన్ని తెలుసుకుని విజయవాడ, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందు వారి మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను. అనంతరం దాసు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# పివిఎన్ మాధవ్ ని మర్యాదపూ ర్వకంగా కలిసి సత్కరించిన బి జె పి పట్టణ అధ్యక్షులు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 9 (రిపబ్లిక్ న్యూస్)**
ఈరోజు విజయవాడలో రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు నూతన రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన పివిఎన్ మాధవ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నందిగామ భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య కలసి సత్కరించడం జరిగింది పట్టణ అధ్యక్షులు మునగంటి కామేశ్వరరావు. డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ. వీసం రాఘవ. తులసి కృష్ణ. గోనెల సత్యనారాయణ. కటుకూరి సుందర్రావు కలవడం జరిగింది

# శ్రీ కామేశ్వరి దేవికి ఆషాడమాసం చీర, సారె



**మహానంది, జూలై 9,( రిపబ్లిక్ న్యూస్):**
మహానందిలో కొలువైన శ్రీ కామేశ్వరి దేవి అమ్మవారికి మహానందితో పాటు పలు గ్రామాలకు చెందిన మహిళలు చీర, సారె సమర్పించారు. ఆషాడ మాసం పురస్కరించుకొని బుధవారం మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి చీర సారే, పసుపు, కుంకుమ అందించారు. వేద పండితులు చెండూరి రవిశంకర్ అవధాని,ముఖ్య అర్చకులు రాజమాణిక్య శర్మ, ఆలయ సూపరింటెండెంట్ శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్యల ఆధ్వర్యంలో స్వాగతం పలుకగా శ్రీ కామేశ్వరీ దేవి అమ్మవారికి అందజేశారు.

# జన్ని వంశస్తుల (ముజావర్)భారీ అన్నదాన కార్యక్రమం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 9 (రిపబ్లిక్ న్యూస్)**
మొహరం నెల సందర్భంగా 13 వ రోజున పీర్ల చౌడి వద్ద భారీ అన్నదాన కార్యక్రమం షేక్ జన్ని వంశస్థులు (ముజావర్) వారి ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

నందిగామ పట్టణం మొహర్రం నెల 13వ రోజు సందర్భంగా కొన్ని దశాబ్దాలుగా మొహర్రం నెల వచ్చిందంటే పీర్ల చౌడి వద్ద ఎంతో భక్తిశ్రద్ధలతో పిర్లను ఆచారాలతో ఒక సాంప్రదాయ బద్ధమైనటు వంటి రీతిలో ఎంతో భక్తి శ్రద్ధతో పీర్లచౌడి వద్ద ఎంతో ఆచార భక్తి శ్రద్ధలతో పిర్లకు సేవ కార్యక్రమాలు నిర్వ హించినటువంటి వ్యక్తి షేక్ జన్ని, మొహర్రం వచ్చిందంటే జన్ని ఆధ్వర్యంలో పీర్లన్నీ పీర్ల చౌడి వద్ద చక్కటి పండగ వాతావరణం కలుగజేసే టటు వంటి సేవ తత్పరుడు షేక్ జన్ని

భారీ అన్నదానా కార్యక్రమం

మొహర్రం సందర్భంగా భారీ అన్నదానం కార్యక్రమాలు నిర్వ హించడం ముస్లిం దూదేకుల సమాజంలో ఒక ఆచారం. ఈ పండుగ సమయంలో, పేదలకు, అవసరమైనవారికి ఆహారం పంచి పెట్టడం ద్వారా దైవభక్తిని, దాతృత్వాన్ని చాటుకుంటారు. నందిగామ పట్టణంలో కూడా మొహర్రం సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు మొహర్రం అనేది ఇస్లామి క్ క్యాలెండర్ లో మొదటి నెల, ఇది షియా









ముస్లింలకు సంతాప దినంగా పరిగణించబడుతుంది. ఈ నెలలో, హజ్రత్ ఇమామ్ హుస్సేన్ అతని అనుచరులు కర్బలా యుద్ధంలో అమరవీరు లయ్యారు. ఈ త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ, ముస్లింలు ముహర్రం నెలలో ఉపవాసం ఉంటారు, ప్రార్థనలు చేస్తారు మరియు దానధర్మాలు చేస్తారు.

ముఖ్యంగా, ముహర్రం 10వ తేదీన (ఆషూరా) అన్నదానం చేయడం ఒక ముఖ్యమైన ఆచారం. ఈ రోజున, పేదలకు, అనాథలకు, అవసరమైన వారికి ఆహారం పంచిపెట్టడం ద్వారా అల్లాహ్ దయను పొందుతారని ముస్లింలు నమ్ముతారు. నంద్యాల పట్టణంలో కూడా, ముహర్రం సందర్భంగా, నందిగామ పట్టణం పీర్ల చౌడి వద్ద ప్రార్థనా స్థలాల వద్ద వివిధ ప్రాంతాలలో అన్నదాన కార్యక్ర మాలు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమాలలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని, ఆహారం వండడం, వడ్డించడం పంపిణీ చేయడంలో సహాయం చేస్తారు. ఈ విధంగా, ముహర్రం సంద ర్భంగా, ముస్లిం సమాజం ఐక్య తతో, దాతృత్వంతో భక్తితో ఈ పండుగను జరుపుకుంటుంది.

ఈ కార్యక్రమంలో షేక్ సైదులు షేక్ మస్తాన్ వలి షేక్ నాగుల్ మీరా షేక్ మస్తాన్ వలి (పెద్దులు) జన్ని వంశస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ స్టేటస్ తెచ్చిన తంటా..

## యువకుడిని చితకబాదిన మరో వర్గం -తీవ్ర అస్వస్థకు గురైన యువకుడు

## వీడియో వైరల్ -యువకుడి పై దాడిని ఖండించిన హిందూ వాదులు

## తాండూరు మండలం అంతారంలో ఘటన



కాళ్ళు మొక్కుతున్న యువకుడు



ఖండించిన హిందూ వాదులు

**వికారాబాద్ జిల్లా జూలై 9 (రిపబ్లిక్ న్యూస్)**
వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం అంతారం గ్రామంలో అమానుష ఘటన చోటుచేసుకుంది. ఓ యువకుడు పెట్టుకున్న వాట్సాప్ స్టేటస్ తన ప్రాణాల మీదికి వచ్చింది. స్టేటస్ తమ వర్గానికి కించపరిచేలా పెట్టావు అంటూ ఆ యువకున్ని కొంత మంది చితకబాదిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, అంతేకాక గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం కాలు మొక్కే వరకు వెళ్ళింది.

వివరాల్లోకెళ్తే..

బాధితుడు రవి స్థానికుల సమాచారం ప్రకారం...

వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అంతారం గ్రామానికి చెందిన రవి అనే యువకుడు మంగళవారం తన మొబైల్ వాట్సాప్ నందు ఒక కార్టూన్ తో కూడిన ఒక సామాజిక వర్గానికి చెందిన పేర్లను ప్రస్తావిస్తూ స్టేటస్ ను పెట్టాడు. ఈ స్టేటస్ ను చూసిన గ్రామస్తులు తన వర్గాన్ని కించపరుస్తూ పెట్టారని సంభవిస్తూ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆ యువకుడు రవిని మంగళవారం రాత్రి గ్రామంలో ఉన్న కొంతమంది స్టేటస్ తీరు పై మండిపడ్డారు. స్టేటస్ తమ ను కించపరిచినట్లు ఉందని పేర్కొంటూ, చితకబాదారు అంతటితో ఆగకుండా గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు తీసుకెళ్లి విగ్రహాన్ని కి కాళ్ళు మొక్కించి తాను తప్పు చేశానని పేర్కొనేటట్లు చేశారు. ఇదంతా అక్కడున్న యువకులు వీడియో తీశారు. ఆ వీడియో కాస్త వివిధ మాధ్యమాలలో వైరల్ గా మారింది అయితే రవి యువకుడు బాగా దెబ్బలు తినడంతో అస్వస్థతకు గురయ్యాడు. అయితే రవి స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇది గమనించిన రవి అనుచరులు మరో వర్గానికి చెందిన నాయకులు రవిని కొట్టిన తీరును అవమానించిన సంఘటన పై మండిపడ్డారు. దీంతో రవి తన కొట్టిన వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.




పెట్టిన వాట్సాప్ స్టేటస్ ..

అయితే ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ .. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని గాని అంబేద్కర్ ని ఎక్కడ కించపరచలేదని అన్నారు .తాను తన స్వేచ్ఛ భావ ప్రకటనలు మాత్రమే తన స్టేటస్ లో పెట్టుకున్నానని ఇది చూసి కొంతమంది ఓర్వలేక తనపై దాడి చేశారని పేర్కొన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కొన్ని వర్గాలు తప్పుదోవ పట్టిస్తున్నట్లుగా మాత్రమే నేను స్టేటస్ పెట్టానని తన అభిప్రాయం ను మీడియాతో తెలిపారు .దీనిపై పోలీసులకు వివరణను కోరగా యువకుడు రవి తమకు ఫిర్యాదు



అందించినట్లుగా పోలీసులు తెలిపారు. దర్యాప్తు చేయవలసి ఉందని తాండూర్ సీఐ సంతోష్ కుమార్ తెలిపారు.

# తిరుపతి జిల్లాలో సార్వత్రిక సమ్మె సక్సెస్....

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి







**తిరుపతి జులై 9 (రిపబ్లిక్ న్యూస్)** తిరుపతి జిల్లాలోని 34 మండలాలలో దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె జయప్రదమైందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో తెలిపారు.

సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎఫ్ టియు వంటి కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగిందని ఆయన వివరించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ విధానాలను నిరసిస్తూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్న అప్రజాస్వామిక పోకడలను ఖండిస్తూ, 8గంటల పని విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ, 17 చార్టర్ ఆఫ్ డిమాండ్లతో ఈ సమ్మెను నిర్వహించామని మురళి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఎల్ఐసి, పోస్టలు, బ్యాంకింగ్ సెక్టార్లతో సహా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు సమ్మెలో పాల్గొనడం జరిగిందని వివరించారు.పారిశ్రామిక వాడల్లో, నివాస ప్రాంతాలలో, పని ప్రదేశాలలో కార్మికులు నిరసన కార్యక్రమాలు చేపట్టారని కందారపు మురళి వివరించారు. జిల్లాలోని 34 మండల కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు పెద్ద ఎత్తున జరిగాయని వందల సంఖ్యలో కార్మికులు సమ్మెకు మద్దతుగా పాల్గొన్నారు అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం లతోపాటు టిటిడి కాంట్రాక్టు, పర్మినెంట్, యూనివర్సిటీలు, ఆసుపత్రులు, ఆటో కార్మికులు, బిల్డింగ్ కార్మికులు, తోపుడుబండ్ల వ్యాపారులు, హమాలీలు, ఆర్టీసీ ఉద్యోగులు, పోర్టర్లు, మెడికల్ రిప్రజెంటేటివ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో విధులు బహిష్కరించి ఆందోళన కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారని కందారపు మురళి ఆ ప్రకటనలో వివరించారు. టీటీడీ పరిపాలన భవనం వద్ద పర్మినెంట్ ఉద్యోగులు సమ్మెకు మద్దతుగా శిబిరం వేసి నిరసన తెలిపారు. టిటిడి కాంట్రాక్టు కార్మికులు పరిపాలన భవనం ఎదుట నిరసన తెలిపి, ప్రదర్శనలో పాల్గొన్నారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా గతంలో కంటే ఉద్యోగ, కార్మికులు పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చారని, తీవ్రంగా నిరసించారని, పెరిగిన ధరలను తగ్గించాలని, వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు ఆదేశం మేరకు కనీస వేతనం ?26,000 అమలు చేయాలని, సి పీ ఎస్ ను రద్దుపరిచి ఓ పి ఎస్ ను అమలు చేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని పునరుద్ధరించాలని, మహిళలకు రాత్రిపూట షిప్టులు రద్దు చేయాలని తదితర అంశాలపై కార్మికులు నినదించారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, ప్రధాన ప్రతిపక్షం పూటకో మాట మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి సర్కారుకు వంత పాడుతూ తయారయ్యారని రాష్ట్రంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తోడ్పడకుండా కార్పొరేట్ శక్తులకు తానా, తందానా అంటూ తయారయ్యారని కందారపు మురళి విమర్శించారు.జూలై 9వ తేదీన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసిన తిరుపతి జిల్లాలోని కార్మిక వర్గానికి అభినందనలు తెలియజేస్తున్నట్టు కందారపు మురళి ఆ ప్రకటనలో తెలిపారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888
గురువారం 10 జులై 2025

## రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భారత్ బంద్ కు మద్దతుగా కుప్పం డిపో - జైపాల్ డిపో కార్యదర్శి



**కుప్పం (రిపబ్లిక్ న్యూస్) జూలై 9** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భారత్ బంద్,మద్దతుగా కుప్పం డిపో ఎన్ ఎం యు ఏ, కుప్పం డిపో సమాచారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భారత్ బంద్,కు మద్దతుగా కుప్పం డిపో ఎన్ మ్ యు ఏ ఉద్యోగాలు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ కేంద్ర కార్మిక సంఘాలకు సంఘీభావం తెలుపుతున్న కుప్పం డిపో దృశ్యాలు జైపాల్ డిపో కార్యదర్శి

## తాజా మాజీ ఎంపిటిసి సందీప్ పాటిల్ కి
### నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై10రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంకంగ్టి మండలం రాంతీర్థ్ తాజా మాజీ ఎంపీటీసీ సందీప్ పాటిల్, మరణించిన విషయం తెలుసుకొని వారి భౌతిక గాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ,మాట్లాడుతూ...సందీప్ పాటిల్ బిఆర్ఎస్ పార్టీకి మరియు నా గెలుపు కోసం చాలా కష్టపడ్డారు అని ఆయన అకాల మరణం పార్టీకి మరియు నాకు తీరని లోటు అని తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు..మాజీ ఎమ్మెల్యే గారితో పాటు మండల తాజా మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి, జడ్పిటిసి ఆంజనేయులు సెట్,మాజీ ఎంపీటీసీలు గోవింద్ రెడ్డి, అంబోజి రావు, మాజీ సర్పంచ్లు సిద్ధ రమేష్, సురేందర్ పటేల్, నాయకులు సురేష్ పటేల్, సుధాకర్ పటేల్, శరణప్ప, తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన పట్లోళ్ళ చంద్రశేకర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై10రిపబ్లిక్ న్యూస్** నారాయణాఖేడ్ నియోజకవర్గం మానూర్ మండల పరిధిలోనీ డోవ్వూర్ గ్రామ నివాసి బస్ లింగొండ కు సీఎంఆర్ఎఫ్ చెక్కు రూపాయలు 60 వేల రూపాయలు మరియు కంగ్టి మండలం పరిధిలోని ఘన్పూర్ గ్రామ నివాసి సావిత్రి గారి సీఎంఆర్ఎఫ్ చెక్కు 16500 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన పట్లోళ్ళ చంద్రశేకర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమం లో వారితో పాటు రాములు,రాజు,ఆకాష్ రావు పాటిల్ మనూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు

## సుపరిపాలనలో - తొలిఅడుగు కార్యక్రమంలో చిత్తూర్ శాసనసభ్యులు గురజాలా జగన్ మోహన్




**గుడిపాలా మండలం 9 జులై ( రిపబ్లిక్ న్యూస్ ):** సూపరిపాలనా– తొలిడుగు కార్యక్రమంలో భాగంగా ఈ రోజు చిత్తూర్ నియోజకవర్గ శాసనసభ్యులు గురజాలా జగన్ మోహన్, గుడిపాల మండలం 197 రామాపురం గ్రామంలో పర్యటించినారు,చిత్తూరు శాసనసభ్యులు శ్రీ గురజాల జగన్మోహన్, సంవత్సర కాలంలో గ్రామానికి, ప్రజలకు చేసిన అభివృద్ధి గురించి ప్రజలతో వివరించడం జరిగింది. ఈ సంవత్సరం కాలం గురజాలా గారి పనితీరు పై ప్రజలనుండి విపరీతమైన ప్రభుత్వ సానుకూల స్పందన ఎదురవ్వడం హర్షనీయం.

## గుండె పోటు తో గ్రామ పంచాయతీ కార్మికుడు మృతి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 09 (రిపబ్లిక్ న్యూస్), ధర్మారం**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో దొంగతుర్తి గ్రామానికి చెందిన ఆకుల రాజయ్య ( 55) అనే గ్రామపంచాయతీ కార్మికుడు గుండె పోటుతో మృతి చెందినట్లు తోటి కార్మికులు పేర్కొన్నారు. మృతుని సహచర గ్రామ పంచాయతీ కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం గా గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు ధర్మారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్మిక సిబ్బంది ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం సమ్మె చేపట్టారు. ఈ సమ్మేలో పాల్గొన్న దొంగతుర్తి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు ఆకుల రాజయ్య కు అకస్మాత్తుగా గుండె పోటు రావడంతో, చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారని తెలిపారు.కాగా మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామపంచాయతీ కార్మిక యూనియన్ సభ్యులు, పలువురు ప్రముఖులు కోరుతున్నారు.

## లేబర్ కోడ్ ను వ్యతిరేకిస్తూ అంగన్వాడి ఉద్యోగులు, ఆశ వర్కర్లు సార్వత్రిక సమ్మె




**రామసముద్రం రిపబ్లిక్ న్యూస్ జులై 9** సమ్మెలో భాగంగా రామసముద్రం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు అంగన్వాడీ ఉద్యోగులు దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెకు మద్దతుగా నినాదాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం నుండి చెక్పోస్ట్ కూడలి వద్ద అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.వారి యొక్క డిమాండ్లను రాతపూర్వకంగా రాసి సంతకాలు చేసి కార్యాలయంలో అధికారులకు సమర్పించడం జరిగింది.ఆషా వర్కర్స్ కి కనీసవేతనం 26 వేలు అమలు చేయాలని,ఆశాలను స్కీము వర్కర్స్ గా కాకుండా కార్మికులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలిని, ఆశాలను కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ గా గుర్తించి ఆశాలకు ఇన్సూరెన్స్ 10,0000 ల సాకర్యం కల్పించాలన్నారు. ఆశాలకు సంక్షేమ పథకాలు అన్ని అమలు చేసి, రిటైడ్ మెంట్ బెన్ ఫిట్ కల్పించాలి. ఆశాలను ఎవ్వరూ చులకనగా చూడకూడదు. ఆషా వర్కర్స్ ని పర్మనెంట్ చేయలి ఆషా వర్కర్స్ కి చట్ట బద్దమైన చర్యలు కల్పించాలని వారి డిమాండ్స్ ను తెలియపరిచారు. లేబర్ కోడ్ గా మార్చే దుర్మార్గపు ఆలోచనలను ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం కార్మిక వర్గం సమ్మెకు పిలుపునిచ్చింది ఇందులో భాగంగా కార్మికులు రామసముద్రంలో సమ్మెలో పాల్గొని కదం తొక్కారు.

## మంత్రి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బోరంచు. శ్రీకాంత్ రెడ్డి .



**ఆదిలాబాద్ 9 జులై ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి మరియు స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారి జన్మదినం సందర్భంగా ములుగు నియోజకవర్గం లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు.శ్రీకాంత్ రెడ్డి గారు పాల్గొని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. శ్రీకాంత్ రెడ్డి వెంట బోథ్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రఫుల్ రెడ్డి, సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్. ఇమామ్, మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, కో –ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, సీనియర్ నాయకులు నలిమేల నవీన్ రెడ్డి, కుదురుపాక సురేష్, రెండ్ల రాజన్న, అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లు రద్దు చేయకపోతే ఉద్యమం ఉధృతం..

**.ఇది మొదటి అడుగు మాత్రమే**

**కార్మికుల శ్రమను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు లేబర్ కోడ్స్**

**సిఐటియు జిల్లా నాయకులు మంగలి నర్సింలు**

**తెలంగాణలో 10 గంటల పని విధానం అమలు చేసే పద్ధతి విరమించుకోవాలి**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై10రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ పట్టణ కేంద్రంలో రాజ్యసభకు భారీ ధర్నా నిర్వహించిన కార్మిక లోకం,కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని 10 గంటల పని అమలు చేయాలని తీసుకొచ్చిన జీవో 282 ను రద్దు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర అంశాలపై నారాయణఖేడ్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నుండి రాజీవ్ చౌక్ వరకు కార్మికులతో ర్యాలీ నిర్వహించి అనంతరం రాజీవ్ చౌక్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది సిడిపిట సిఐటియు నాయకుల మధ్య ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు మంగలి నర్సింలు ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి లు మాట్లాడుతూ కార్మికుల హక్కులను హరిస్తు కేంద్రం నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికులకు అన్యాయం చేస్తుందని అన్నారు ఖబర్దార్ మోడి ఖబర్దార్ కార్మిక లోకం దేశవ్యాప్తంగా కదిలింది, సంఘటితమై పోరాటాల్లోకి వచ్చింది, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచే వరకు కార్మిక వర్గ పోరాటాలు ఆగవని స్పష్టం చేశారు. కార్పోరేట్ శక్తులు, పెట్టుబడిదారులకు ఊడిగం చేసేందుకే ప్రజలు బిజెపికి అధికారం కట్టబెట్టారా అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం పొట్టగొట్టే విధంగా కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావాలనుకోవడం మోడీ దుర్మార్గమైన చర్య అని ఆయన అభివర్ణించారు. లేబర్ కోడ్లు అమలైతే దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం కట్టు బానిసలుగా మారాల్సి వస్తుందని, కార్మికులకు యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కును కాలరయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కార్మికులు యూనియన్ పెట్టుకోకుండా జీతభత్యాల కోసం, సదుపాయాల కోసం బేరసారాలు ఆడకుండా చేయడం అంటే అది పెట్టుబడుదారుల లాభాలను కాపాడడం తప్ప మరోటి కాదన్నారు. కార్మికులు, ప్రజలకు వ్యతిరేకంగా మోదీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లేబర్ కోడ్ల అమలులో భాగంగానే రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 10 గంటల పని విధానాన్ని అమలు చేయడం సరైనది కాదని తక్షణమే తగ్గించాలని ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీసం 26000/– ఇవ్వాలని, స్కీం వర్కర్స్ అందరికీ కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలని అన్నారు. రాబోయే కాలంలో మరింత సమరశీలంగా పోరాడడం ద్వారా మాత్రమే లేబర్ కోడ్లను రద్దు చేయించుకోగలమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ కెవిపిస్ జిల్లా నాయకులు కొతారి నర్సింలు గణపతి శివరాజ్ సతీష్ మున్సిపల్ జిపి యూనియన్ నాయకులు రవి చంద్రకళ రాజు నాగయ్య ఏసు బాలప్ప అంజయ్య ఎల్లయ్య నారాయణ అంబయ్య కుమార్ ఆదం లాలయ్య చుక్కారాం అనురాధ నాగేశ్వరి రమాదేవి సువర్ణ స్వరూప లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# వెల్ డన్ లక్ష్మీశ కీప్ ఇట్ అప్

## – రెడ్క్రాస్ సేవలకు కలెక్టర్ లక్ష్మీశకు గవర్నర్ ప్రశంసలు

### - నిధుల సమీకరణ, సభ్యత్వ నమోదు, సామాజిక సేవలో కృషికి గుర్తింపు



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 9 (రిపబ్లిక్ న్యూస్)**
ఎక్కడ విధులు నిర్వర్తించినా, ఏ హోదాలో ఉన్నా జనం నాడి పట్టి వారి బాగోగుల కోసం పరితపించే వ్యక్తిగా ఐఏఎస్ అధికారి డా.జి.లక్ష్మీశకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్గా, జిల్లా రెడ్క్రాస్ శాఖ అధ్యక్షులుగా సేవలందిస్తున్న ఆయనకు తాజాగా మరో పురస్కారం లభించింది. రెడ్క్రాస్కు నిధుల సమీకరణ, సభ్యత్వ నమోదు లో విశేష ప్రతిభ కనబరచడమే కాకుండా. సామాజిక సేవలో చేసిన కృషికి గుర్తింపుగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ నుంచి కలెక్టర్ లక్ష్మీశ బుధవారం తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన వార్షిక సమావేశంలో అవార్డు అందుకు న్నారు. వెల్ డన్. కీప్ ఇట్ అప్ అంటూ లక్ష్మీశను గవర్నర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో రెడ్క్రాస్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి, సంస్థకు మంచి పేరు తీసుకురా వాలని సూచించారు. పార్వతీ పురం ఐటీడీఏ పీవోగా వినూ త్నంగా ప్రెగ్నెంట్ ఉమెన్ హాస్టల్ ఏర్పాటుకు శ్రీకారంచుట్టింది మొదలు ఆపై ఎక్కడ పని చేసినా విధి నిర్వహణలో ప్రత్యేక గుర్తింపు సాధించారు లక్ష్మీశ. ఇదే ఒరవడిని కొనసాగి స్తూ ఎన్టీఆర్ జిల్లాలోనూ రెడ్క్రాస్ ద్వారా పెద్దఎత్తున కార్యక్రమాలకు సారథ్యం వహిస్తున్నారు. నవ్య రాజధానికి గేట్వే అయిన విజయవాడలో ఎప్పటికప్పుడు భారీ కార్యక్రమాలు జరుగుతుంటా యి. ఈ కార్యక్రమాల్లోనూ రెడ్ క్రాస్ భాగమై వాటి విజయవం తంలో కీలకపాత్ర పోషిస్తోంది. రక్తదాన శిబిరాల ఏర్పాటు, మాదకద్రవ్యాల దుష్పరిణామా లపై యువతను జాగృతం చేయడం. ఇలా వివిధ కార్యక్ర మాల్లో జిల్లా రెడ్క్రాస్ యూనిట్ ముందుంటోంది. పేదరికం లేని సమాజ నిర్మాణం లక్ష్యంగా ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేని విధంగా ఆవిష్కరించిన వినూత్న పీ4 విధానం అమల్లో నూ రెడ్క్రాస్ ఓ గొప్ప అడుగుతో అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఏకంగా ఒక సచివాల యం పరిధిలోని మొత్తం 278 బంగారు కుటుంబాలకు మార్గదర్శిగా వ్యవహరించేం దుకు తాజాగా ముందుకొచ్చిం ది.

**ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగింది:**
గవర్నర్ నుంచి అవార్డు స్వీకరించడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని. ఈ విజయం స్ఫూర్తితో రెడ్క్రాస్ ద్వారా సామాజిక సేవలో జిల్లాకు మరింత గుర్తింపు తెచ్చేందుకు కృషిచేస్తానని. అదేవిధంగా స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు టీమ్ ఎన్టీఆర్ తో కలిసి ముందుకు వెళ్తానని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో రెడ్క్రాస్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి ఏకే ఫరీదా, ఛైర్మన్ వైడీ రామారావు, వైస్ ఛైర్మన్ పి.జగన్మోహన్రావు, ట్రెజరర్ పి.రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ పై ఎలక్షన్స్ ఎఫెక్ట్.!

## బడా వ్యాపారులను ముట్టుకునే ధైర్యం లేదా?

**ఆదిలాబాద్ జిల్లా జూలై 09 (రిపబ్లిక్ న్యూస్):-**
'అంబేద్కర్ చౌక్, నేతాజీ చౌక్ వంటి ప్రధాన చౌక్ లలో రోడ్డుపై చిరు వ్యాపారాల వల్ల ట్రాఫిక్ కు సంబంధించి అనేక ఫిర్యాదులు అందాయి. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాలతో మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలిసి చిరు వ్యాపారాలను అక్కడి నుంచి తొలగించాం. పాత వారు, ఎవరైనా కొత్త వారు వచ్చి మళ్లీ వ్యాపారాలు ప్రారంభించడానికి ప్రయత్నిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. వారి బండ్లు సీజ్ చేసి తిరిగి ఇవ్వం.' మైక్ ద్వారా చేసిన బహిరంగ ప్రకటన ఇది. చిరు వ్యాపారుల పట్ల హెచ్చరించినట్లు మాట్లాడిన అధికారులు..

### వాళ్లను ముట్టుకునే ధైర్యం లేదా?

అంబేద్కర్ చౌక్, గాంధీ చౌక్, పంజాబ్ చౌక్, నేతాజీ చౌక్.. ఇలా ప్రధాన మార్కెట్ లోని చాలా ప్రాంతాల్లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి మెయిన్ డ్రైనేజీ సిస్టమ్ ను నిర్మించారు. నడవడానికి వీలుండేలా దాన్ని ఫుట్ పాత్ గా అభివృద్ధి చేశారు. అయితే ఆ నిర్మాణాన్నంతా ఎదురుగా ఉన్న దుకాణాదారులు ఆక్రమించేశారు. కనీసం వాహనాల పార్కింగ్ కు కూడా పనికి రాకుండా వ్యాపార సామాగ్రి అంతా పెట్టేస్తున్నారు. దీంతో నడవడానికి ఫుట్ పాత్ లేక రోడ్లపైనే నడవాల్సి రావడంతోపాటు వాహనాలను సైతం రోడ్లపైనే పార్కింగ్ చేయాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతోపాటు ప్రమాదాలు జరిగిన సందర్భాలుసైతం ఉన్నాయి. ట్రాఫిక్ కు ఇబ్బందులు సృష్టిస్తున్నారని ఇటీవల చిరు వ్యాపారులను అక్కడి నుంచి తొలగించారు. పార్కింగ్ స్థలం లేక అక్కడక్కడ వాహనాలు పార్క్ చేస్తున్న వారికి పోలీసులు ఫైన్లు వేస్తున్నారు. అయితే వ్యాపార సముదాయాలకు పార్కింగ్ స్థలం విడిచిపెట్టకుండా..ఉన్న ఫుట్ పాత్ ను సైతం ఆక్రమించి తమ వ్యాపారాలకు సంబంధించి వస్తువులు, హోర్డింగులు పెట్టుకుంటున్న బడా వ్యాపారులను మాత్రం పల్లెత్తు మాట అనే ధైర్యం అధికారులకు, రాష్ట్ర పాలకులకు లేకుండాపోయింది. పేదలపై ప్రతాపం చూపే పాలకులు.. పెద్దలతో భయపడుతున్నారని పట్టణవాసులు చర్చించుకుంటున్నారు.

ప్రస్తుత పరిస్థితికి కారణం మాజీ మంత్రి జోగురామన్న అని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని ఆరోపించారు. ఆయన హయాంలోనే పెద్దపెద్ద డివైడర్లు నిర్మించారని, దాని వల్లే చిరు వ్యాపారులకు స్థలం లేకుండాపోయిందని విమర్శించారు. అయితే దీనికి బీఆర్ఎస్ మైనార్టీ నేత సాజిదొద్దీన్ కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో డివైడర్లు నిర్మించినప్పుడు జహీర్ రంజానీ కూడా గులాబీ పార్టీలోనే ఉన్నారని, మున్సిపల్ వైస్ చైర్మన్ గా వ్యవహరించారని గుర్తు చేశారు. మరి అప్పుడు ఈ డివైడర్ల నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ రాజీనామా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అయితే కాంగ్రెస్ పార్టీ తరపున చిరు వ్యాపారులకు కాంగ్రెస్ నాయకులు జహీర్, ఖిజర్ పాషా వంటి నాయకుల నుంచి ప్రస్తుతం మద్దతు లభిస్తున్నది. మరోవైపు ఎంఐఎం పట్టణాధ్యక్షుడు నజీర్ సైతం చిరువ్యాపారులకు మద్దతుగా పోరాడుతున్నారు. ఆయన కూడా ప్రస్తుత పరిస్థితికి మాజీ మంత్రి జోగురామన్ననే బాధ్యుడిగా చెబుతున్నారు. ప్రస్తుతం చిరు వ్యాపారులకు కాంగ్రెస్, ఎంఐఎం వంటి పట్టణ స్థాయి నాయకులు మాత్రమే మద్దతు తెలుపుతున్నారు. అయితే త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశముండడంతో చిరు వ్యాపారుల తొలగింపు ప్రభావం ఎలక్షన్స్ పై ఎఫెక్ట్ చూపే అవకాశముంది. కొందరి గెలుపోటములను ప్రభావితం చేసే చాన్స్ ఉంది.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





**జగిత్యాల జిల్లా ప్రతినిధి జులై 09( రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణ లో కాంగ్రెస్ సర్కార్ జర్నలిస్టుల రక్షణ, సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, ఆ దిశగా కార్యచరణ రూపొందిస్తున్నామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని సుమంగళి గార్డెన్స్‌లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే, ఐజేయు ) జిల్లా తృతీయ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మీడియా ప్రజల కు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తుందని, ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే గొంతుకని మీడియానని, జర్నలిస్టుల రక్షణ,సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని, జర్నలిస్టులకు ఆరోగ్య బీమా, హౌసింగ్ పథకాలు,గుర్తింపు కార్డుల పంపిణీ చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తుందని, త్వరలోనే జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు అందజేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు, టీయూడబ్ల్యూజే ( ఐజేయు ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, ఆయా మండలాల ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ఖబర్దార్... కదిలింది కార్మికలోకం

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడించిన కార్మికులు

**లేబర్ కోడ్లు రద్దు చేయకపోతే తరిమికొడతాం**

**కార్మికుల శ్రమను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు లేబర్ కోడ్స్**

**మోదీ ప్రభుత్వం లేబర్ కోడ్ల వల్లే తెలంగాణలో 10 గంటల పని విధానం**

**.26,000 కనీస వేతనం ఉండాల్సిందే**

**సంగారెడ్డి జిల్లాలో 90 శాతం పరిశ్రమల్లో ఉత్పత్తి బంద్**

**సమ్మెలో కదం తొక్కిన వేలాది కార్మికులు**

**-సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడించిన కార్మికులు**

**కేంద్రం మెడలు వంచే వరకు పోరాటం ఆగదు : సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై10రిపబ్లిక్ న్యూస్**

ఖబర్దార్ మోడీ కదిలింది కార్మిక లోకం... కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ కార్మిక వర్గాన్ని బానిసలు చేసేలా అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయకపోతే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తీరుతామని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు హెచ్చరించారు. బుధవారం సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కార్మిక లోకం పెద్ద ఎత్తున దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్నారు. వందశాతం కార్మిక వర్గం సమ్మెలో పాల్గొనడంతో పారిశ్రామిక ప్రాంతంలో ఉత్పత్తికి బ్రేకులు పడ్డాయి. పెట్టుబడిదారులపై ఒత్తిడి తేవడమే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వచ్చే విధంగా కార్మిక లోకం కదం తొక్కింది. ఈ రోజు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడించడం జరిగింది. అంతకు ముందు శ్రద్ధ స్కూల్ గ్రౌండ్ నుండి కలెక్టరేట్ వరకు భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం సిఐటియూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కారాములు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికులకు అన్యాయం చేస్తూ లేబర్ కోడ్లను అమలు చేయాలని చూస్తున్న మోడి ఖబర్దార్ కార్మిక లోకం దేశవ్యాప్తంగా కదిలింది.. సంఘటితమై పోరాటాల్లోకి వచ్చింది, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచే వరకు కార్మిక వర్గ పోరాటాలు ఆగవని చుక్క రాములు స్పష్టం చేశారు. కార్పోరేట్ శక్తులు, పెట్టుబడిదారులకు ఊడిగం చేసేందుకే ప్రజలు బిజెపికి అధికారం కట్టబెట్టారా అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం పొట్టగొట్టే విధంగా కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావాలనుకోవడం మోడీ దుర్మార్గమైన చర్య అని ఆయన అభివర్ణించారు. లేబర్ కోడ్లు అమలైతే దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం కట్టు బానిసలుగా మారాల్సి వస్తుందని స్పష్టం చేశారు. కార్మికులకు యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కును కాలరయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కార్మికులు యూనియన్ పెట్టుకోకుండా జీతభత్యాల కోసం, సదుపాయాల కోసం బేరసారాలు ఆడకుండా చేయడం అంటే అది పెట్టుబడుదారుల లాభాలను కాపాడడం తప్ప మరోటి కాదన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక లోకం లేబర్ కోడ్ల రద్దు కోసం సమ్మె చేస్తుంటే ఆర్ఎస్ఎస్, బిఎంఎస్ లాంటి సంస్థలు మాత్రం కార్మిక సంఘాలు రాజకీయం చేస్తున్నాయని హెద్దేవ చేయడం సిగ్గుగా ఉందన్నారు. కార్మికులు, ప్రజలకు వ్యతిరేకంగా మోదీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్మిక వర్గమంతా లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సమ్మె పోరాటం చేస్తుంటే బిఎంఎస్ మాత్రం పాలక వర్గాలకు తొత్తుగా మారి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేస్తుందని స్పష్టం చేశారు. కార్మిక లోకంతో పాటు రైతాంగానికి తీరని అన్యాయం చేస్తూ నల్ల చట్టాలు తెచ్చిన మోడీ మెడలు వంచి పోరాడిన ఫలితంగానే రైతు వ్యతిరేక చట్టాల విషయంలో మోదీ వెనక్కి తగ్గాడని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో మరింత సమరశీలంగా పోరాడడం ద్వారా మాత్రమే లేబర్ కోడ్లను రద్దు చేయించుకోగలమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం, నాయకులు బాగా రెడ్డి, యాదగిరి, ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యకులు రాజేందర్ రెడ్డి, సుందరంగుడు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బి ప్రసాద్, నాయకులు నర్సింలు , ఎంఆర్ఎఫ్ కే పి ఎస్ నాయకులు నారాయణ, సీఐటీయూ నాయకులు నాగభూషణం, ప్రసన్న, సురేష్ రాందాస్ ,కొండల్ రెడ్డి, రమేష్, భీమ్ రెడ్డి, సువర్ణ, రాజు, ప్రకాష్, ప్రవీణ్, యాదయ్య, శోభ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవం

**విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించిన ఏబీవీపీ నాయకులు**





**తాండూరు జూలై 9 (రిపబ్లిక్ న్యూస్)**

ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం తాండూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. తాండూరు పట్టణంలో దాదాపు గా 500 మంది విద్యార్థులతో అంబేద్కర్ విగ్రహం నుండి ఇందిరా చౌక్ మీదుగా వివేకానంద విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎబివిపి నాయకులు స్వామి వివేకానంద విగ్రహం దగ్గర జెండా ఆవిష్కరణ చేసారు . ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు నర్సింలు మాట్లాడుతూ 1949 జూలై 09 న ప్రారంభమైన విద్యార్థి పరిషత్ నేడు ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘంగా ఏర్పడి విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం ఎన్నో ఉద్యమాలు చేస్తు విద్యార్థులకు ఎ సమస్య వచ్చినా వేంటనే పరిష్కారం కోసం ఉద్యమాలు చేస్తుందని అలాగే ఈ దేశం కోసం స్వాతంత్ర్యం రాకముందు ఎంతో మంది చనిపోతే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎంతో మంది కార్యకర్తలు జాతీయ జెండా కోసం ప్రాణాలు అర్పించిన వారు విద్యార్థి పరిషత్ కార్యకర్తలు మాత్రమే అని అలాగే ఇందిర గాంధీ 1975 లో ఎమర్జెన్సీ విధించినప్పుడు ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా ఉద్యమం చేసింది ఎబివిపి అని అంతే కాకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేసింది నా రక్తం నా తెలంగాణ పేరుతో ఒకేరోజు ఇరవై వేల మంది విద్యార్థులతో రక్తదానం చేయడం జరిగిందని అన్నారు . కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చేసిన అధ్యాపకులు పూర్వ ఏబీవీపీ కార్యకర్త సిద్ధి లింగయ్య గారు మాట్లాడుతూ ఏబీవీపీలో పనిచేయాలంటే పూర్వజన్మ సుకృతం అని దేశీయత ఐక్యమత్యం జాతీయ భావం అనేవి ఏబీవీపీ యొక్క ముఖ్యమైన లక్షణం అని ఏబీవీపీ జ్ఞానం శీలం ఏకత అనే నినాదం తో పనిచేస్తుందని ఏబీవీపీ అనేది దేశభక్తే ఊపిరిగా ధర్మ రక్షణ లక్ష్యంగా దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజయ్ కుమార్, ఏబీవీపీ కార్యకర్తలు శ్వేత, నవీన్, లాలూ ప్రసాద్, చందు, వంశీ, వివిధ కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# గాజులపల్లెలో భారీ బందోబస్తు



**మహానంది, జూలై 9, (రిపబ్లిక్ న్యూస్)**

గాజులపల్లెలో మౌలాలి స్వామి జార్తుల సందర్భంగా పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు మహానంది ఎస్పై రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. సీఐ, ముగ్గురు ఎస్ఐలతో పాటు 30 మందికి పైగా పోలీస్ కానిస్టేబుళ్లు విధుల్లో ఉంటారన్నారు. ఎవరైనా అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

**ఘనంగా మౌలాలి స్వామి జార్తులు**

గాజులపల్లిలో కొలువైన మౌలాలి స్వామి జార్తలు బుధవారం రాత్రి ఘనంగా ప్రారంభం అయ్యాయి. గ్రామస్తులు కుల మతాలకు అతీతంగా మౌలాలి స్వామివారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. బాసికాలు సమర్పించడంతో పాటు పూల దట్టీలు, వెండి గొడుగులు బహుకరించి మొక్కులు చెల్లించుకున్నారు.

# గోరింటాకు తో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూలై 09( రిపబ్లిక్ న్యూస్)**

వర్షాకాలంలో గోరింటాకు పెట్టుకుంటే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని రామకృష్ణ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో బుధవారం ఆషాడ మాసం సందర్భంగా విద్యార్థులంతా గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లడుతూ తెలంగాణ సాంప్రదాయం ప్రకారం ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితని, గోరింటాకు పెట్టుకుంటే వ్యాధి నిరోధక శక్తి పెరిగి, ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని, వర్షాకాలం సీజన్ లో సంభవించే వ్యాధులను తట్టుకునే శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ హరిప్రియ, అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, అధ్యాపక బృందం, కళాశాల విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**పలువురికి చెక్కులు అందజేత నీలం మధు ముదిరాజ్..**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై10రిపబ్లిక్ న్యూస్:**

పేదలకు సీఎం సహాయనిధి ఆపత్కాలంలో అండగా నిలిచి ఆదుకుంటుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంగళవారం పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన నలుగురు లబ్ధిదారులు గుమ్మడిదల మున్సిపాలిటీ, మండలం - కానుకుంట - ఎల్లబోయిన రాములు (1,04,000/-), అన్నారం - చింతగడ్డి సువర్ణ (55,000/-), మంబాపూర్ - కంజర్ల శ్రీనివాస్ (60,000/-) పటాన్ చెరు మండలం రుద్రారం - పి. శమంతా 1,09,000/- మొత్తం 3,28,000/- విలువగల సీఎం రిలీఫ్ ఫండ్(సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని, అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తు వెయ్యి కోట్లకు పైగా నిధులను సీఎంఆర్ఎఫ్ కొరకు వెచ్చించదని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# భూతాయి (కే )లో చికిత్స అందిస్తున్న వైద్యబృందం



**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

బజార్ హత్నూర్ పి ఎచ్ సి పరిధిలో గల బుతాయి (కే) గ్రామంలో బజార్ హత్నూర్ డాక్టర్ కుర్సెంగే భీంరావ్ అద్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అక్కడి జనానికి వైద్య చికిత్స లు అందించారు.వాన కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులైన మలేరియా ,టైపాయిడ్, డయేరియా పట్ల జాగ్రత్తగాఉండాలని, పరిసరాల శుభ్రత, వ్యక్తి గత శుభ్రతలు పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని వ్యాధులు, వాటిలక్షణాలు, తీసుకోవల్సిన శ్రద్ధ, జాగ్రత్తలను రోగులకు వైద్యులుఅవగాహనకల్పించారు. వైద్య శిబిరం కు వచ్చిన రోగులకు బీపీ, షుగర్, జ్వరం, తదితర రోగాలకు పరీక్షలు చేసి తగు మందులు, మాత్రలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో డాక్టర్ భీంరావ్,ఎంఎల్ఎచ్పిఅభిషేక్,హెల్త్ అసిస్టెంట్ గాజులరమేష్,ఆరోగ్య కార్యకర్తలు అన్నపూర్ణ, శ్రీలత, ఆశా కార్యకర్త పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు నూతన భవనాలు నిర్మించాలి

**- బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ డిమాండ్**

**- జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం**

**జగిత్యాల జిల్లా ప్రతినిధిజులై 09 ( రిపబ్లిక్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు చేరుకున్నాయని, వాటి స్థానాల్లో నూతన భవనాలు నిర్మించాలని బిసి, ఎస్సీ, ఎస్టి జెఎసి నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరికీ మౌలిక సదుపాయాలు కల్పించాలని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి. లత కు జగిత్యాల జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద, బడుగు బలహీన వర్గాలు, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు మాత్రమే విద్యను అభ్యసిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా శిథిలావస్థలో ఉన్న పాఠశాల స్థానంలో కొత్త స్కూల్ భవనాలను నిర్మించాలని, పాఠశాలకు వెళ్లే దారులన్నీ కాకుండా, కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో, బీసీ ఎస్సీ ఎస్టీ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఎదలాపురం శ్రీనివాస్ , శివ , దూడ తిరుపతి, ఉపేంద్ర, బాబు, అశోక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ స్మశానవాటికలో బోరు,హ్యాండ్ పంపు ఏర్పాటు.

**ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బీసీ నేత రాజ్ కుమార్.**

**స్మశాన అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలి**



**తాండూరు, జూలై 9: (రిపబ్లిక్ న్యూస్)**

తాండూరు సాయి పూర్ రోడ్డు మార్గంలో గల బీసీ స్మశాన వాటికలో నీటి వసతి కొరకు బోరు మరియు చేతి పంపు ఏర్పాటుకు ప్రత్యేకంగా చోరువ తీసుకొని ఏర్పాటుకు సహకరించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డికి జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి కృతజ్ఞతలు తెలియజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా బీసీ స్మశాన వాటిక అభివృద్ధికి నోచుకోక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. అందుకు బీసీ నేత రాజ్ కుమార్ అనేకమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించారు. గత రెండు నెలల క్రితం తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి రాజ్ కుమార్ మరియు బీసీ సంఘం నాయకులు స్మశాన వాటిక అభివృద్ధికి వినతి పత్రం ఇచ్చారు. అందుకు వారు స్పందించి కొన్ని నిధులు స్మశాన వాటిక అభివృద్ధి కొరకు కేటాయించారు. అదేవిధంగా బోరు వేయించి చేతిపంపు ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి చేశారు స్మశాన వాటిక పూర్తి అభివృద్ధి చెందాలంటే దాదాపుగా 65 లక్షల రూపాయలు నిధులు కావాలని అందుకు ఎమ్మెల్యే మరిన్ని నిధులు కేటాయించాలని రాజ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.



# నీవు,నీ బామ్మర్ది రియల్ ఎస్టేట్ వ్యాపారి420 గాళ్లు

## నీ చిట్టా తీస్తే నాలాంటి ఎన్ని స్థలాలు ఎన్ని కబ్జా చేసావో అన్ని బయటకు వస్తాయి..

### 110 సర్వే నెంబర్ 5 ఎకరాల 61 ఒక సెంటు కత్తి వీరభద్ర రెడ్డి వారసత్వంగా వారి వారసులుగా మేము ఎక్కడ కూర్చున్నాం...

### కేసులకు భయపడి నా స్థలాన్ని నేను వదిలిపెట్టి పోవాలని నీవు భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తే ఇంకా రెండింతలు నేను నా స్థలం కోసం పోరాడుతానే తప్ప వెనకడుగు వేసే ప్రసక్తే లేదు..

**నంద్యాల.. జులై..09 (రిపబ్లిక్ న్యూస్)**
గత కొద్ది రోజులుగా నంద్యాలలోని పట్టణ శివారు ప్రాంతంలోని రైతు నగరంలో 110 సర్వే నెంబర్ 5 ఎకరాల 61సెంట్లకు సంబంధించి నంద్యాల ప్రముఖ ఈ.ఎన్.టీ. స్పెషలిస్ట్ వైద్యులు కు కత్తి వీరభద్ర రెడ్డి వారసురాలు కత్తి శ్రావణి రెడ్డి కి సంబంధించిన స్థలం వివాదం కోర్టులో కేసు నడుస్తున్న నేపథ్యంలో కత్తి శ్రావణి రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.
ప్రెస్ మీట్లో కత్తి శ్రావణి రెడ్డి మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీన ప్రముఖ పత్రికలో వచ్చిన కథనం ప్రకారం కత్తి శ్రావణి రెడ్డి భూ కబ్జాకు పాల్పడినట్లు,అక్రమంగా పొలంలోకి ప్రవేశించినట్లు,ఆ స్థలంలో పోల్స్ పాతినట్లు, కెమెరాలు బిగించినట్లు,బోర్ వేసినట్లు,వాచ్మెన్ ఏర్పాటు చేసినట్లు నంద్యాలలోని డాక్టర్ ఈఎన్టి స్పెషలిస్ట్ పేర్కొన్నట్లు దాని సారాంశం. గత నెల 17వ తేదీన కత్తి శ్రావణి రెడ్డి పై తాలూకా పోలీస్ స్టేషన్ నందు ఎఫ్ఐఆర్ కేసు నమోదు అయినట్టు అక్రమంగా దౌర్జన్యంగా తమ పొలంలోకి వెళ్లడం వలన తాలూకా పోలీస్ వారు కేసు నమోదు చేసినట్లు నంద్యాల రైతు నగరంలో 30 కోట్ల ఆస్తిని కత్తి శ్రావణి రెడ్డి దౌర్జన్యంగా భూకబ్జాకు పాల్పడినట్లు డాక్టర్ ఇఎన్టి స్పెషలిస్ట్ తన పొలమును కబ్జాకు పాల్పడినట్లు ఒక ప్రముఖ పేపర్లో వచ్చిన కథనం అని ఈ సందర్భంలో కత్తి శ్రావణి రెడ్డి మాట్లాడుతూ కత్తి శ్రావణి రెడ్డికి భూ కబ్జాలు చేసే ధైర్యం లేదని వాస్తవాలను వెల్లడించడానికి ధైర్యం ఉందని భూకబ్జాలకు పాల్పడే ధైర్యం లేదన్నారు.ఈ ఆస్తి నాకు ఎలా వచ్చిందని దానికి నేను వారసురాలిని అవునా..కాదా.. అనే విషయాలు పూర్తిగా ఇదివరకే మీడియా సమావేశం ఏర్పాటు చేసి తెలిపిన విషయం విధితమేనని 1956 నుండి మా వద్ద డాక్యుమెంట్లు ఉన్నవి 1956 నుండి ఒరిజినల్ ఓనర్లమని భూహక్కు కలిగిన వారసులమని అయినప్పటికీ డాక్టర్ మాత్రం నాది నాది అని చెప్పుకుంటూ తిరుగుతున్నారని నేను ఒకటే అడుగుతున్నానని మరి ఎందుకు డాక్టర్ ఏంటి స్పెషలిస్ట్ డాక్యుమెంట్లను చూపించలేకపోతున్నావు నేను అమ్మినట్లు,మా నాన్న మీనట్లు,మా అబ్బా అమ్మినట్లు,మా అబ్బ గారి అబ్బా అమ్మినట్లు మీ దగ్గర ఏమైనా ఒక సంతకం ఉందా..! అని డాక్టర్ ఏంటి స్పెషలిస్ట్ ని ప్రశ్నించారు.కత్తి శ్రావణి లేదా ఈసీలలో ఒక్క దానిలోనైనా మా వాళ్ళ సంతకాలు ఉన్నాయా? అవి అయినా చూపించండి నేను ఈ ఇక్కడి నుండి ఈ క్షనమే వెళ్ళిపోతాను అని, కానీ ఎందుకు మీరు చూపించలేక నాది నాది అని చెప్పి ఒక మహిళను కూడా చూడకుండా డబ్బు బలం చూపి, అంగ బలం చూపి,నీ పలుకుబడితో పై స్థాయి నుండి నాపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నావు.అయినప్పటికీ భయపడేది లేదని కేసు నమోదు అయినంత మాత్రాన సరిపోదని వాటిపై పూర్తిగా విచారణ జరగాలని అప్పుడు ఎవరికి తప్పు,ఎవరిది అన్యాయం అని తెలుస్తుందని న్యాయపోరాటం ద్వారా న్యాయం చేరుతుందని కేసులకు భయపడి నా స్థలాన్ని నేను వదిలిపెట్టి పోవాలని నీవు భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తే ఇంకా రెండింతలు నేను నా స్థలం కోసం పోరాడుతానే తప్ప వెనకడుగు వేసే ప్రసక్తే లేదని తనపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని. మరి మీ స్థలం అయినప్పుడు ఈ స్థలంలోకి ఎందుకు రాలేకపోతున్నావు అని ప్రశ్నించారు.మరి నేను మిమ్మల్ని దొబ్బి ఈ స్థలంలో పోల్స్ పాతినట్లు మీ వద్ద ఆధారం ఉందా..! నన్ను నీవు అడ్డుకున్నట్లు ఆధారం



ఉందా..! మరి నీవుఇంత జరుగుతుంటే నన్ను ఎందుకు ఆపలేక పోతున్నావ్, సాధారణంగా తమ పొలాలలో ఎవరైనా పోతుంటే తమ పొలం నుండి ప్రక్కకు వెళ్ళమంటారని మరి నీవు ఎందుకు నేను పొలంలో ప్రవేశిస్తే మీరెందుకు ఊరికే ఉన్నావు. ఈరోజు నా పొలంలో కెమెరాలు ఉన్నాయి, వాచ్మెన్ ఉన్నారు,నా పొలం కాబట్టి నీ లాంటి దొంగలు వస్తారని భయంతో నేను కంచే కట్టుకున్నాను తప్ప నాది అని నిరూపించుకునేందుకు కాదు ఈ పొలం ఎప్పటినుండో నాది ఇప్పుడు కొత్తగా ఈ పొలం నాది అనే నిరూపించుకొనేందుకు కాదని తెలిపారు. నీలాంటి వాళ్ళు నంద్యాలలో ఎంతమంది ఉన్నారో అనే భయంతో కట్టుకున్నానని ఇదివరకు భయం లేదని కానీ ఇప్పుడు ఏ పొలం ఖాళీగా ఉందని ఎక్కడ భూకబ్జా చేస్తారో అనే భయంతో నే కట్టుకున్న లేదంటే పూర్వం నుండి కూడా మా వాళ్ళు కట్టుకోవాలీ కదా ఈ పొలం పక్కన ఉన్నవారు కూడా భయభ్రాంతులకు గురవుతున్నారని ప్రక్కన ఉన్న పొలంలోకి కూడా ఎక్కడ జరుగుతారు అన్న భయంతో కంప్లైంట్ ఇస్తున్నారు.ఎంత లేనిదే ఈ మహిళ ఇంత పోరాటం చేస్తుందా ఎంత లేనిది ఈ అమ్మాయి కేసులకు భయపడకుండా ఇంత గట్టిగా కూర్చుంటుందా.అని పక్కన పొలం వారు కూడా భయపడుతున్నారు. రాష్ట్ర సచివాలయ చిరుద్యోగి వేణుగోపాల్ రెడ్డి పై కూడా కేసు పెట్టారు.ఆయన నాకు సపోర్ట్ చేస్తున్నాడని ఆ మద్దతుతో 20 మంది గూండాలను తెచ్చుకొని పొలంలోకి వచ్చినట్లు.. ఎప్పుడైనా ఆయనను చూసినావా.. వారి పేరు తెలుసా.. ఆ రకమైన ఏవైనా ఆధారాలు ఉంటే వాటి ద్వారా కంప్లైంట్ ఇవ్వాలని తెలియజేశారు. రాష్ట్ర సచివాలయ చిరుద్యోగి వేణుగోపాల్ రెడ్డి నీకు మిత్రుడా,శత్రువా,బంధువా లేదా 110 సర్వే నెంబర్లో ఆ వేణుగోపాల్ రెడ్డికి ఆస్తి ఉందా, ఏమీ లేనప్పుడు ఒక సచివాలయ ఉద్యోగిపైన అనవసరంగా నిందలు వేసి వాళ్లపై కూడా కేసులు నమోదు చేస్తున్నావ్. అంటే ఈ విధంగా అధికారులపై కేసులు పెడితే ఇతర ఉద్యోగులు ఆ స్థలం వివాదంలో రావడం వలన కేసులు నమోదు చేస్తారని అనే విధంగా మాపై కూడా కేసులు నమోదు చేస్తారేమో అని భయభ్రాంతులకు గురి అయ్యేలా నాకు ఎవరు సపోర్ట్ చేయకుండా న్యాయం చేయకూడదని నీవు అతనిపై కేసు పెట్టావు.అదేవిధంగా నీవు కూడా ఈఎన్టీ డాక్టర్ వే కదా ఎవరికైనా చెవి నొప్పి వస్తుంటే, ముక్కు నొప్పి వస్తుంటే సలహా అడిగారా.అలా అడిగితే కేసులు పెడతారా అని ప్రశ్నించారు. ఆ వ్యక్తిని నీవు ఎప్పుడైనా చూసావా ఎప్పుడు ఎలా పరిచయం ఆ వ్యక్తితో సైట్లో ఉన్నట్లు ఫోటోలు ఏమైనా ఉన్నాయా? ఏమీ లేకుండా నీ పలుకుబడి చూపించి మాపై తప్పుడు కేసు నమోదు చేయించావు. ఈ పొలం నీదైతే ఇదే పొలంలో నేను ప్రెస్ మీట్ పెట్టాను మరి నీదైతే నీవు ఎందుకు ప్రెస్ మీట్ పెట్టలేకపోతున్నావ్, ఎందుకు రాలేకపోతున్నావు, ఎందుకు పంట వేయలేక పోతున్నావ్,నువ్వు కేవలం సేల్ డీడ్ డాక్యుమెంట్ పెట్టుకొని నాది నాది అని వెబ్ లైన్ నీ మ్యానేజ్ చేసుకొని వైసీపీ ప్రభుత్వంలో అధికారులను మేనేజ్ చేసుకుని చేసిన చీటింగ్ ఒక క్రిమినల్ మైండ్ సెట్ నీది అని అన్నారు. నీవు నీ బామ్మర్ది రియల్ ఎస్టేట్ వ్యాపారి 420 గాళ్లు ఆ చిట్టా బయటకి తీశానంటే నాలాంటి కబ్జాలు ఎన్ని చేశారు అన్ని బయటికి వస్తాయని అవన్నీ బయటికి తీస్తే నీవేదో 500 కోట్ల ఆస్తిపరున్ని 1000 కోట్ల ఆస్తిపరున్ని అని ఎన్ని వేల కోట్ల ఆస్తిపారుపరుడువి అయినా అవి నీకు నిజాయితీగా వచ్చాయా, ఎక్కడినుండి వచ్చింది ఎన్ని కబ్జాలు చేసి సంపాదించావు 420 లాగా సంపాదించుకున్నావా. అది నిరూపించుకోవాలంటే 110 సర్వే నెంబర్లు నిరూపించుకోవాలని కత్తి శ్రావణి రెడ్డి సవాల్ విసిరారు. చేతనైతే రా ఇదే ప్రెస్ మీట్ లో కూర్చో నన్ను ఏ డాక్యుమెంట్లు అడుగుతారో నిన్ను ఏ డాక్యుమెంట్లు అడుగుతారో ఇవ్వు.. ఇక్కడనే ముగించుకుందాం. నువ్వు దానికి సిద్ధమా అని ప్రశ్నించారు కత్తి శ్రావణి రెడ్డి.

# నంద్యాల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం

**అధ్యక్షులు: సోమేశుల నాగరాజు**
**కార్యదర్శి: తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి**
**కోశాధికారి: అమిదేల జనార్ధన్**



నంద్యాల లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారులుగా ఎన్నుకోబడిన సోమేశుల నాగరాజు, తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి, అమిదేల జనార్ధన్.

**నంద్యాల జులై 9( రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల లయన్స్ క్లబ్ 2025 -26 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. స్థానిక బాలాజీ కళ్యాణ మండపంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నికల కమిటీ సభ్యులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ రవి కృష్ణ, ఎ.వి.ఆర్. ప్రసాద్, ఆడిటర్ గోపాల్, నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.
అధ్యక్షులుగా న్యాయవాది గతంలో కార్యదర్శిగా, ఉపాధ్యక్షులుగా లయన్స్ క్లబ్ కు సేవలందించిన సోమేశు ల నాగరాజు, కార్యదర్శిగా తాతిరెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారిగా అమిదేల జనార్ధన్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.ఉపాధ్యక్షులుగా కూర ప్రసాద్, పోసిన సుబ్బారావు, షావలి రెడ్డి, ఉపేంద్ర నాథ్ రెడ్డి, , సంయుక్త కార్యదర్శులుగా ఇమ్మడి వెంకట రామకృష్ణుడు, మామిళ్ల నాగరాజు, అరవేటి రాఘవేంద్ర సీనియర్ సభ్యులను బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ గా, వివిధ కార్యక్రమాల కమిటీ చైర్మన్ లు గా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ సభ్యులు డాక్టర్ సహదేవుడు,డాక్టర్ రవి కృష్ణ, రాష్ట్ర లయన్స్ క్లబ్ ల సమాఖ్య మాజీ చైర్మన్ ఏ వి ఆర్ ప్రసాద్, లయన్స్ క్లబ్ ల ప్రాంతీయ చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ 1970 సంవత్సరంలో ప్రారంభించబడిందని, గత 55 సంవత్సరాలుగా నంద్యాల లయన్స్ క్లబ్ ప్రజలకు అనేక రకాల సేవా కార్యక్రమాల్ని నిరంతరంగా కొనసాగిస్తూ వస్తున్నదని,56 వ సంవత్సరానికి ఎన్నుకోబడిన నూతన కార్యవర్గం కూడా సేవా ప్రస్థానం కొనసాగిస్తారని తెలిపారు.నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎంపికైన , సోమేశుల నాగరాజు, తాతిరెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్ మాట్లాడుతూ రానున్న సంవత్సర కాలంలో లయన్స్ క్లబ్ తరపున సామాజిక సేవా కార్యక్రమాలు,దివ్యాంగులకు, వృద్ధులకు సహాయ కార్యక్రమాలు,పర్యావరణ, విద్య ,సాంస్కృతిక ,క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం శనివారం రాత్రి 7 గంటలకు బాలాజీ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నామని డాక్టర్ రవి కృష్ణ తెలిపారు.
ఈ సర్వసభ్య సమావేశంలోప్రస్తుత అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, కోశాధికారి మామిల్ల నాగరాజు, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ సహదేవుడు, ఆడిటర్ గోపాల్,డాక్టర్ రవి కృష్ణ, ఏ వి ఆర్. ప్రసాద్, ఆంజనేయులు గుప్తా, శ్రీకాంత్,రవి ప్రకాష్, భవనాసి నాగ మహేష్,మహేశ్వర్ రెడ్డి, ఎంపీ వి రమణయ్య,కశెట్టి చంద్రశేఖర్, కశెట్టి వేణు మాధవ్,బైసాని రమేష్, స్వామి రెడ్డి, మనోహర్ రెడ్డి,చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రజ్యోతి డిప్యూటీ చీఫ్ ఫొటో గ్రాఫర్ శివకుమార్ పై దాడి హేయం

### - దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి - ఏపీయూడబ్ల్యూజే

**అమరావతి జులై 9 (రిపబ్లిక్ న్యూస్)::**
చిత్తూరు జిల్లా ఆంధ్ర జ్యోతి డిప్యూటీ చీఫ్ ఫోటో గ్రాఫర్ శివకుమార్ పై దాడి హేయమని, దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కార్యదర్శి డి. సోమసుందర్, ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్( ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కే. జయరాజు, సీనియర్ నాయకులు చందు జనార్ధన్, ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ, సామ్నా రాష్ట్ర అధ్యక్షులు నల్లి ధర్మారావు, ప్రధాన కార్యదర్శి రమణా రెడ్డి తీవ్రంగా ఖండించారు. చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం కు మాజీ సీఎం జగన్ రావడం జరిగిందని, ఆయన పర్యటన కవరేజ్ నిమిత్తం వెళ్లిన ఫోటో గ్రాఫర్ పై ఓ నేత కనుసైగతో ఆ పార్టీ కార్యకర్తలు ఫోటో గ్రాఫర్ పై దాడి చేశారన్నారు. గతంలో కూడా జర్నలిస్టులపై, ఫోటో గ్రాఫర్ల పైన దాడి చేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. మళ్ళీ ఇప్పుడు ఫోటో గ్రాఫర్ పై దాడి చేయడం బాధాకరం అన్నారు. పోలీసులు వెంటనే స్పందించి ఫోటో గ్రాఫర్ శివకుమార్ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. అలాగే వైసీపీ నేతలు , కార్యకర్తలు అదుపులో ఉండేందుకు తగిన సూచనలు చేయాలని జగన్ కు సూచించారు. రాజకీయనాయకులు జర్నలిస్టులను ఇబ్బంది పెట్టాలి అన్న ధోరణిని విడనాడాలని సూచించారు.

# బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ

**బండి ఆత్మకూరు, జులై 9, (రిపబ్లిక్ న్యూస్): -**
జాతీయస్థాయి బూత్ లెవెల్ అధికారుల శిక్షణలో భాగంగా బుధవారం స్థానిక తహసిల్దార్ బూత్ లెవెల్ అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఎస్. ప్రేమంత్ కుమార్ హాజరయ్యారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన శిక్షణ కార్యక్రమం సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగింది. ముఖ్యంగా బూత్ లెవెల్ అధికారులు ఇంటింటి సర్వేతో చేపట్టాల్సిన అంశాలపై ఆయన క్షున్నంగా అవగాహన కల్పించారు. వాటితోపాటు ఫారం సిక్స్ , సిక్స్ ఏ వంటి వాటిపై అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బూత్ లెవెల్ అధికారులకు అన్ని విధాల శిక్షణను ఇచ్చినట్లు అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, బండి ఆత్మకూర్ తహసిల్దార్ పి.పద్మావతమ్మ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.




శిక్షణ ఇస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రేమంత్ కుమార్

# విజయవంతమైన బ్యాంకు ఉద్యోగుల సమ్మె

**నంద్యాల జూలై 9 (రిపబ్లిక్ న్యూస్) :**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లలను ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా రీజనల్ రూరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపు మేరకు ఈరోజు దేశవ్యాప్తంగా అన్ని గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు సమ్మె చేశారు. నంద్యాల పట్టణంలోని నూనె పల్లె లోని జిల్లా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయం ఎదుట పెద్ద సంఖ్యలో ఉద్యోగస్తులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఆఫీసర్స్ యూనియన్ నంద్యాల రీజనల్ సెక్రటరీ గుడిపల్లి సుజిత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు కార్మికుల పాలిట శాపంగా ఉన్నాయన్నారు. ఈ నాలుగు కోడ్ల వలన కార్మికులు తమ హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు అంతే కాకుండా పని ఒత్తిడి పెరుగుతుందన్నారు. కార్మికులు ఎక్కువ సమయం పని చేయవలసి వస్తుందని తెలిపారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఉపాధి కోల్పోయే అవకాశం ఉందన్నారు.ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణ మరియు ప్రభుత్వ బ్యాంకులలో ప్రవేట్ పెట్టుబడులను ప్రోత్సహించడం తగదన్నారు. ప్రైవేటు పెట్టుబడి దారులు బ్యాంకులలో పెట్టబడులు పెడితే చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొంటాయని, బ్యాంకింగ్ రంగం పూర్తిగా నిర్వీరమైపోతుందని ఆయన పేర్కొన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకే దేశం ఒకే గ్రామీణ బ్యాంక్ అనేదే మా నినాదం అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ రీజినల్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల నాయకురాలు కృష్ణవేణి,రవితేజ రెడ్డి,రమేష్ మరియు సిఐటియు నాయకులు నాగరాజు, యాకోబు తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికల ప్రక్రియలో బీఎల్వోల పాత్ర కీలకం

### కల్లూరు తహశీల్దార్ కే ఆంజనేయులు



**కర్నూలు ప్రతినిధి జులై 09(రిపబ్లిక్ న్యూస్)**ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన మనదేశంలో ఎన్నికల ప్రక్రియలో బీఎల్వోల పాత్ర చాలా కీలకమైందని కల్లూరుతహశీల్దార్ కే ఆంజనేయులు అన్నారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో రెండో రోజు భవనంలో బీఎల్లోలకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగాఆంజనేయులు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం అధ్వర్యంలో ఇండియన్ ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్చే ఎన్నికల నిర్వహణపై బీఎల్వోలకు శిక్షణ ఇస్తున్నామని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో బీఎల్వోలు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు తగిన సూచనలను ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.ఆంజనేయులు , డిప్యూటీ తహశీల్దార్ విష్ణు ప్రసాద్ , ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ అనురాధ వీఆర్వో సతీష్ చంద్ర, రామకృష్ణ, బి ఎల్ వో లు పాల్గొన్నారు.

# నిషేధిత పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### - ఎస్ఐ జగన్మోహన్

**బండి ఆత్మకూరు, జులై 9, (రిపబ్లిక్ న్యూస్):-**
నిషేధిత మత్తు పదార్థాలు, హానికరమైన పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జగన్మోహన్ హెచ్చరించారు. యువతను మత్తు పదార్థాల నుంచి రక్షించడానికి పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా విద్యాసంస్థలకు 100 మీటర్ల దూరంలో ఉన్న దుకాణాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా బుధవారం ఈగల్ సిబ్బందితో కలిసి బండి ఆత్మకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న పలు దుకాణాల్లో తనిఖీలు చేపట్టామన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. సేఫ్ క్యాంపస్ జోన్, పొగాకు రహిత విద్యాసంస్థలే లక్ష్యంగా ప్రత్యేక ఆపరేషన్ చేపట్టడం జరిగిందన్నారు. ఈ ఆపరేషన్ లో భాగంగా దుకాణాల్లో తనిఖీలు ముమ్మరం చేస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా పొగాకు, గుట్కా, గంజాయి వంటి ఇతర హానికరమైన మత్తు పదార్థాలు విక్రయిస్తే అలాంటి వారిపై కేసులు నమోదు చేసి దుకాణాలు మూసివేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఈగల్ టీం సభ్యులు ఉన్నారు.



తనిఖీ చేస్తున్న ఎస్ ఐ జగన్ మోహన్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com